ప్రజాజ్యోతి
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
బుధవారం | 6 | ఆగస్టు | 2025 | పేజీలు: 9



## వన్య ప్రాణులను సంహరించే వారి పట్ల కఠిన చర్యలు

ఎస్పీ అఖిల్ మహాజన్

2





# మెగా జాబ్ మేళా విజయవంతం



3,580 మంది అభ్యర్థుల హాజరు

296 మందికి ఉద్యోగ నియామక ఉత్తర్వులు

పెద్ద సంఖ్యలో యువతకి ఉపాధి అవకాశాలు

జిల్లా కలెక్టర్ రాజర్షి షా

ఆదిలాబాద్ బ్యూరో, ఆగస్టు 5 (ప్రజాజ్యోతి): జిల్లా ఉపాధి కల్పన సంస్థ ఆ ధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్ మేళా విజయ వంతమైంది. నిరుద్యోగుల నుండి మిశ్రమ స్పందన లభిచింది. జిల్లా కేంద్రంలోని ఎస్ టి యు భవన్ లో మంగళవారం నిర్వహించిన మెగా జాబ్ మేళా విజయ వంతంగా ముగిసింది. ఈ జాబ్ మేళాలో మొత్తం 3,580 మంది అభ్యర్థులు హాజరయ్యారు. వీరిలో 396 మంది అభ్యర్థులు షార్ట్‌లిస్టు అయ్యారు. 296 మంది అభ్యర్థులకు

మిగతా 2లో..

## అట్రాసిటీ బాధితులకు తక్షణమే నష్టపరిహారం అందించాలి

30న ప్రతి మండలంలోని ఒక గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం

జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

9

- ప్రమాదాల నివారణకు సరి కొత్త ఆలోచనతో జిల్లా పోలీస్ యంత్రాంగం
- జాతీయ రహదారిపై హాట్ స్పాట్స్ వద్ద పోలీసు వాహనం, ట్రాఫిక్ కానిస్టేబుల్‌తో కటౌట్ ఏర్పాటు
- పోలీసు వాహనాన్ని చూసి బ్రేకులు వేస్తున్న వాహనదారులు
- వేగ నియంత్రణ చర్యల్లో భాగంగా జిల్లాలో రెండు చోట్ల పోలీసు కటౌట్లు ఏర్పాటు
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

# కటౌట్ చూస్తూ... బ్రేకులు వేస్తూ




9

## మెగా జాబ్ మేళ విజయవంతం

మొదటి పేజీ తరువాయి...



నియామక ఉత్తర్వులు అందజేశారు. ఈ కార్యక్రమం తెలంగాణ ప్రభుత్వ టాస్క్ స్టేట్ ఆర్గనైజేషన్, జిల్లా ఉపాధికల్పన శాఖ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడు తూ ఈ జాబ్ మేళా ద్వారా పెద్ద సంఖ్యలో యువతకి ఉపాధి అవకాశాలు లభించాయని తెలిపారు.జాబ్ మేళా ప్రారం భోత్సవ సందర్భంగా జిల్లా కలె క్టర్ రాజర్షి షా, అదనపు కలెక్ట ర్ శ్యామలాదేవి జ్యోతి ప్రజ్వల న చేసి జాబ్ మేళాను ప్రారం భించారు. ఈ కార్యక్రమంలో ఐటీ, నాన్ ఐటీ సహా 34 ప్ర ముఖ కంపెనీలు పాల్గొన్నా యి. ఎస్సేస్సీ నుండి ఫీజి వర కు విద్యార్హత కలిగిన అభ్యర్థు ల కోసం టెక్నికల్, నాన్ టెక్నిక ల్ రంగాలలో ఉద్యోగ అవకా శాలు కల్పించారు. కంపెనీలు అభ్యర్థుల తగిన వెరిఫికేషన్ అనంతరం అర్హులను ఎంపిక చేశాయి.ఈ సందర్భంగా కలె క్టర్ మాట్లాడుతూ “ఇదే తరహా లో మరిన్ని అవకాశాలను జి ల్లాలో యువతకు అందించేం దుకు చర్యలు తీసుకుంటా మని చెప్పారు. ఈ అవకాశాన్ని అభ్యర్థులు సద్వినియోగం చే సుకున్నందుకు అభినందనలు తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ శ్యామలాదే వి, ఉపాధికల్పన అధికారి మి ల్కా, మున్సిపల్ కమిషనర్ సీ వీయన్ రాజు, ఇంటర్మీడియెట్ అధికారి గణేష్, ఉద్యోగాన్వే ష క యువత తదితరులు పాల్గొ న్నారు.

## గొర్రెలలో నీలి నాలిక వ్యాధి నివారణ కొరకు టీకాలు వేయించండి

### పశు వైద్య అధికారి నరసింహ రావు



**తాండూరు, ఆగస్టు 5 (ప్రజాజ్యోతి):** తాండూర్ మండలం లోని కాసిపేట గ్రామంలో పశు సంవర్ధక శాఖ అధ్యవర్యంలో. మంగళవారం గొర్రెలకు నీలి నాలుక వ్యాధి నివారణ టీకాలు వేసినట్లు మండల పశు వైద్య అధికారి. నరసింహ రావు తెలిపారు. నీలి నాలుక వ్యాది ప్రధానంగా గొర్రెలలో నోరు. ముక్కు. నుండి నీరు కారడం జ్వరం లాల జలం కారడం ఉంటుంది. అని తెలిపారు.అలాగే గొర్రెల కాపరులు అందరు వారి యొక్క గొర్రెలకు తప్పని సరిగా నీలి నాలుక టీకాలు వేయించలని సూచిం చారు. పశు వైద్య సిబ్బంది అన్నం మల్లేష్, దుర్గం కళ్యాణ్, గొర్రెలు పెంపకం వృత్తి దారులు సంఘం నాయకులు. కొండ. మల్లన్న. కొమ్మ. పెంటయ్య. దాడి. నరేష్. కొండూ. జగ్గయ్య. పూర్రా. పోశం. శంకరి. మహేష్. నగేష్. శెంకర్ పాల్గొన్నారు.

## ఆటో టైర్లు చోరీ

**తాండూర్, ఆగస్టు 5 (ప్రజాజ్యోతి):** మండలంలోని అచ్చులాపూర్ గ్రామం లో రోడ్డు పక్కన నిలిపి ఉంచిన ఆటో టైర్లు చోరీకి గురయ్యాయి. బాధితుడు వేముల రాకేష్ తెలిపిన వివరాల ప్రకారం తాను రోజువారి లాగానే సోమవారం రాత్రి కూడా ఆటోను తన ఇంటి ముందు ప్రధాన రహదారి పక్కన ఆటోను ఉంచగా గుర్తుతెలియని వ్యక్తులు ఆటోకు ఉన్న మూడు టైర్లను చోరీ చేసుకుని వెళ్లారన్నారు. ఈ విషయంపై పోలీసులకు కూడా సమాచారం ఇచ్చారన్నారు.



# నిర్మాణ పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల ప్రతినిధి, ఆగస్టు 5 (ప్రజాజ్యోతి):** ప్రజా సంక్షేమం లో భాగంగా చేపట్టిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని కన్నెపల్లి మండల కేంద్రంలో కొనసాగుతున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజా సంక్షేమం లో భాగంగా వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రభుత్వ ఆసుపత్రుల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ క్రమంలో మండల కేంద్రంలో ప్రజల సౌకర్యార్థం చేపట్టిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి వినియోగంలోకి తీసుకువచ్చే విధంగా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. అనంతరం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ రెడ్డి తో కలిసి సందర్శించి పాఠశాలలో విద్యార్థినులకు కల్పిస్తున్న సదుపాయాలను పరిశీలించారు. మధ్యాహ్న భోజనం తయారీలో తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యవసరాలను వినియోగించాలని, సకాలంలో మెనూ ప్రకారం పౌష్టిక ఆహారాన్ని అందించాలని తెలిపారు. వర్షాకాలం దృష్ట్యా అంటూ వ్యాధులు వ్యాప్తి చెందకుండా పాటించవలసిన జాగ్రత్తలను విద్యార్థులకు వివరించాలని, వ్యక్తిగత పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు. తరగతి గదులు, వంటశాల, మూత్రశాలలు, పరిసరాల పరిశుభ్రత పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థినులకు అర్థమయ్యే విధంగా విద్యాబోధన చేయాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. 10వ తరగతి గదిలో విద్యార్థులను సబ్జెక్టులపై పలు ప్రశ్నలు అడిగి సమాధానాలు తెలుసుకున్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకొని సాధించే దిశగా ఏకాగ్రతతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తల్లిపాల వారోత్సవాలు




**బెల్లంపల్లి, ఆగస్టు 5(ప్రజాజ్యోతి)** మంచిర్యాల జిల్లా :తాండూర్ మండలం లో తల్లి పాల వారోత్సవాలులో భాగంగా మాదారం అంగన్వాడి కేంద్రము 1లో తల్లులకు తల్లిపాల ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించడం జరిగినది,ఈ సందర్భంగా మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు శ్రేష్టమని అన్నారు. పుట్టిన బిడ్డకు 6 నెలల వరకు తల్లిపాలనే పట్టించాలన్నారు. బిడ్డ పుట్టిన తర్వాత మొదటగా వచ్చేవి ముర్రుపాలని, వాటిలో పోషక పదార్థాలు అధికంగా ఉంటాయన్నారు. ఈ కార్య క్రమములో అంగన్వాడి టీచర్ తిరుమలేశ్వరి, ఆయ, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# వన్య ప్రాణులను సంహరించే వారి పట్ల కఠిన చర్యలు

- **వన్యప్రాణులను సంహరించే వేటగాళ్ల పై జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక బృందాలతో తనిఖీలు**
- **ఒక డబుల్ బోర్ గన్, ఒక ఎ యిర్ గన్, జింక కొమ్ములతో కూడిన తల, రెండు జింక కొ మ్ములు, కత్తులు, టార్చ్ లైట్ లు, వేట సామాగ్రి వైర్లు, బరిసె లు స్వాధీనం**
- **జిల్లాలో ఏకకాలంలో 10 బృం దాలతో వన్యప్రాణులను సం హరించే వారిపై తనిఖీలు**
- **వన్యప్రాణులను సంహరించి వేటగాళ్లపై నాలుగు కేసులు**
- **జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**





**ఆదిలాబాద్ బ్యూరో, ఆగస్టు 5 (ప్రజా జ్యోతి):** వన్యప్రాణులను సంహరించే వారి పట్ల కఠినంగా వ్యవహ రించనున్నట్లు జిల్లా ఎస్పీ అఖి ల్ మహాజాన్ తెలిపారు. వన్య ప్రాణులను సంహ రించే వేట గాళ్లపై జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక బృందా లతో తనిఖీలు నిర్వహించి వారి వద్ద నుంచి ఒక డ బుల్ బోర్ గన్, ఒక ఎయిర్ గన్, జింక కొమ్ముల తో కూడిన ఒక తల, రెండు జింక కొమ్ము లు, కత్తులు, టార్చ్ లైట్లు, వేట సామాగ్రి, వైర్లు, బరిసెలు తదితర సామాగ్రిలు స్వాధీనం చేసు కున్నట్లు పేర్కొన్నారు. ఆదిలాబాద్ పట్టణంలోని పంజేష కాలనీకి చెందిన షోయబ్ అఫ్జల్ (ఆదిలా బాద్ వన్‌టౌన్), తాంసి మండలం గుట్కూరుకి చెందిన షేక్ షరీఫ్, మావల మండలం వాగాపూర్ గ్రామాని కి చెందిన ఆత్రం మారుతి, ఆ త్రం భీమ్ రావులను అరెస్ట్ చేసినట్లు ఎస్పీ తెలిపారు. జిల్లాలో వన్యప్రాణులను సం హరి చడంతో ముతాల ఆట కట్టిం చాలనే ఉద్దేశంతో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ జిల్లా వ్యాప్తంగా వన్యప్రాణులను సంహరించే వారిని పట్టుకో వ డానికి పది ప్రత్యేక బృందాల ను ఏర్పాటు చేసి తనిఖీలు నిర్వహించగా, ఆదిలాబాద్ ఒక టో పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఒకరూ, మావల పరిధిలో ఇద్దరు, తాంసి పరిధిలో ఒకరిపై కేసు నమోదు చేసి వారి వద్ద వన్య ప్రాణులను సంహరించే ఆయు ధాలు సామాగ్రి స్వాధీనం చేసు కోవడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా వన్యప్రాణులను ప్రతిఒక్కరు సంరక్షిస్తూ ఉండాలని, వాటిని చంపడం, వేటాడడం చట్టరీత్యా నేరమని, వేటాడినా, చంపిన వారిపై కఠిన చర్యలు తీసుకు ంటామని హెచ్చరించారు. ఆదిలాబాద్ ఒక టో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన నిందితుని వద్ద ఒక డబుల్ బోర్ గన్, ఒక కొమ్ములతో కూడిన జింక తల, రెండు జింక కొమ్ముల ముక్కలు, వేటకు ఉపయోగిం చే సామాగ్రి, టార్గెట్ పేపర్స్, క త్తులు, టార్చ్ లైట్, మఫ్లర్, జా కెట్స్, షూస్, బ్యాగ్స్, మావల పరిధిలో నమోదైన ఆత్రం భీ మ్ రావు వద్ద 50 మీటర్ల జె వైరు, నైలాన్ మెష్ 50 మీటర్ల ది, జంతువులను వేటాడే ప ట్టుకునే సామాగ్రి, ఒక ఈటే, ఎలక్ట్రిక్ వైరు, అత్రం మారుతి వద్ద 60 మీటర్ల జే వైరు, జం తువులను వేటాడే సామాగ్రి, ఎలక్ట్రిక్ వైరు, జంతువులను చంపడానికి ఉపయోగించే ఒక ఈటె, తాంసి పోలీస్ స్టేషన్ ప రిధిలో నమోదైన కేసులో ఒక ఎయిర్ గన్ లభించాయని ఎ స్పీ వివరించారు. ఈ నలుగురి పై ఆయా పోలీస్ స్టేషన్ పరిధి లో కేసు నమోదు చేసి విచార ణ చేపట్టినట్లు తెలిపారు. వ న్యప్రాణులను సంరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరిదని గుర్తు చేశారు. జిల్లా వ్యాప్తంగా ఎలాంటి ఆసాంఘిక కార్యకలా పాలు జరిగిన డయల్ 100 లేదా 8712659973 నెంబర్‌కు వాట్సాప్ ద్వారా సమాచారం అందిం చాలని తెలిపారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచ బడతాయని తెలిపారు. ఈ నేరస్థులను పట్టుకోవడంలో కీలక పాత్ర పోషించిన వన్‌టౌన్, మావల, తాంసి పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించా రు. ఆదిలాబాద్ డిఎస్పీ యల్ జీవ న్ రెడ్డి, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ బిసునీల్ కుమార్, మావల సీఐ కర్రెస్వామి, ఎస్సై ఇసాక్ పాల్గొన్నారు.

# బడి వయసు గల పిల్లలు ఖచ్చితంగా పాఠశాలలో ఉండాలి

**జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి**




**కొమరం భీం జిల్లా ప్రతినిధి, ఆగస్టు 5 (ప్రజాజ్యోతి):** కొమరం భీమ్ జిల్లాలో బడి ఇడు వయసు గల పిల్లలు ఖచ్చితంగా పాఠశాలలో ఉండాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారిగా అదనపు బాధ్యతలు చేపట్టిన సందర్భంగా కొమురం భీం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లాలోని అన్ని మండలాల విద్యా శాఖ అధికారులు, స్కూల్ కాంప్లెక్స్, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ బడి వయసు గల పిల్లలు పాఠశాలలో ఉండాలని, విద్యార్థుల హాజరు 100 శాతం ఉండేలా కార్యచరణ రూపొందించాలని తెలిపారు. ప్రతి రోజు విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరైతే గుణాత్మక విద్యను అందించవచ్చుని ఉపాధ్యాయులు విధుల పట్ల సమయపాలన పాటించాలని తెలిపారు. విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనంలో పోషక విలువలతో కూడిన మెనూ తప్పనిసరిగా అమలు చేయాలని ఉపాధ్యాయులు టీచర్స్ డైరీ రాయాలని, ఖాన్ అకాడమీ, ఫిజిక్స్ వాలా, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ తరగతులు పాఠశాలలలో కొనసాగించాలని తెలిపారు మండల విద్యాధికారులు స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు క్రమం తప్పకుండా పాఠశాలలు సందర్శించి తెలంగాణ స్కూల్ ఎడ్యుకేషన్ యాప్‌లో వివరాలు నమోదు చేయాలని, ఫార్మేటివ్ అసెస్మెంట్ ఫలితాలను ఐ.ఎస్.ఎం.ఎస్. పోర్టల్‌లో నమోదు చేయాలని, పేరెంట్స్-టీచర్స్ సమావేశం నిర్వహించి మినిట్స్ యాప్ లో వివరాలు నమోదు చేయాలని తెలిపారు. 10వ తరగతి విద్యార్థులకు కార్యచరణ ప్రకారం పాఠ్యాంశాలు పూర్తిచేసి అత్యుత్తమ ఫలితాల సాధన దిశగా సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు. పరాక్ రాష్ట్రీయ సర్వేక్షన్ 2024లో జిల్లా అత్యుత్తమ ఫలితాలు సాధించినందుకుగాను మండల విద్యాధికారులు పాఠశాల ప్రధానోపాధ్యా యులను సందర్భంగా అభినందించారు. కార్యక్రమంలో జిల్లా క్వాలిటీ కోఆర్డినేటర్ ఉప్పులేటి శ్రీనివాస్, ప్లానింగ్ కోఆర్డినేటర్ అబిద్ అలీ, ఏసిజి ఉదయ్ బాబు, ఎఫ్ఏడి జాడి దేవాజీ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

---

### సింగరేణి విశ్రాంత కార్మికులకు 10 లక్షల గ్రాట్యుటీపై

# సీలింగ్ తీసివేసి 20 లక్షలను చెల్లించాలి



**మంచిర్యాల ప్రతినిధి, ఆగస్టు 5 (ప్రజాజ్యోతి):** సింగరేణిలో విశ్రాంత కార్మికులకు 10 లక్షల గ్రాట్యుటీ పై సీలింగ్ తీసివేసి అర్హత గల వారికి పెరిగిన 20 లక్షలను చెల్లించాలని సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి టి మణిరాం సింగ్ కోరారు . ఆర్ ఎల్ సి , రీజినల్ లేబర్ కమిషనర్ లు ఇచ్చిన తీర్పును సింగరేణి యజమాన్యం భే ఖాతారు చేస్తున్నదన్నారు . డబ్లు సి ఎల్ లో బొగ్గు గని విశ్రాంత కార్మికులు 1,జనవరి ,2017 నుండఖి 31,జనవరి ,2018 వరకు పెరిగిన గ్రాట్యుటీ విషయంపై కోర్టులో కేసు వేయాగా 2017 నుంఛి ఇవ్వాలని తీర్పు ఇచ్చిందని, దాని ఆధారంగా మనము 1,జనవరి,2017 నుంఛి ఇవ్వాలని తీర్పు ఇచ్చిందని దాని ఆధారంగా తాము యూనియన్ తపున ఆర్ ఎల్ సి. ( సి),సి ఎల్ సి , ఏ ఎల్ సి లకు వినతి పత్రం ఇవ్వడం జరిగిందని, డిప్యూటీ లేబర్ కమిషనర్ వద్దకు వెళ్లి ఈ లెటర్ ఆధారంగా 2018 వరకు పెరిగిన గ్రాట్యుటీ ఇవ్వాలని డిమాండ్ చేయాగా, డిప్యూటీ లేబర్ కమిషనర్ స్పందించి వెంటనే రావలసిన గ్రాట్యుటీ ని సింగరేణి యజమాన్యం వద్ద నుంఛి విశ్రాంత కార్మి కార్మికులకు సత్వరమే న్యాయం చేయాలని, వారికి వచ్చే డబ్బులను యజమాన్యం దగ్గర నుంఛి కార్మికులకు ఇప్పించాలని, సింగరేణి సిఎన్ఎండి దృష్టికి కూడా తీసుకువెళ్లి కార్మికుల కు రావలసిన 20 లక్షలఉ ఇప్పించాలని టిఎన్టియుసి పక్షాన డిమాండ్ చేస్తున్నామ న్నారు . ఈ కార్యక్రమంలో టిఎన్టియుసి ప్రధాన కార్యదర్శి పి మణిరాం సింగ్, మధు సూదన్ రెడ్డి, మేకల రాజయ్య, బుల్లు సత్తయ్య, దాగం పోశం, ఆవులూరి ఓదెలు, తాహెర్ ఖాన్, ఎదులూరి ఓదెలు, సింగరేణి కాలేజెస్ లేబర్ యూనియన్ వర్కింగ్ ప్రెసి డెంట్ నిమ్మకాయ ఏడుకొండలు, పెద్దపల్లి పార్లమెంట్ టిఎన్టిసి అధ్యక్షులు బుద్ధిగంటి దామోదర్ రెడ్డి, టీఎన్జీయూసీ పార్లమెంట్ ప్రచార కార్యదర్శి కొండి శ్రీనివాస్, పి రాజనర్సు, స్వామిలు పాల్గొన్నారు.

# దేఖో హమారా సెటిల్మెంట్..

- **ఖాళీ స్థలం కబ్జాకు ఎమ్మార్పిఎస్ నాయకుల కుట్ర**
- **పోలీస్ స్టేషన్లో భాదితుడి పిర్యాదు**



**చెన్నూరు, ఆగస్టు 5 (ప్రజాజ్యోతి):** కుల సంఘాల పేరుతో ప్రజలను భయాందోళనలకు గురి చేస్తూ ఖాళీ స్థలాలపై కన్నేసి కబ్జాకు కుట్ర పన్నుతున్న ఎమ్మార్పిఎస్ వ్యవహారం ఆలస్యంగా వెలుగు చూసింది. పట్టణానికి చెందిన బాసింగాల భద్రయ్య స్థలంలో అక్రమ షెడ్డు నిర్మాణం ఏర్పాటు చేసుకొని వారం రోజులుగా పట్టణానికి చెందిన పలువురు ఎమ్మార్పిఎస్ నాయకులు భాదితులను భయాందోళనలకు గురి చేయడమే కాకుండా అట్టి స్థలాన్ని కబ్జా చేసే ప్రయత్నం చేస్తున్నట్లుగా ఆరోపిస్తూ సోమవారం రోజున భద్రయ్య స్థానిక పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేయడం స్థానికంగా చర్చనీయం అవుతుంది. పలువురు అధికారపార్టీ నాయకులు ఎమ్మార్పిఎస్ నాయకులను ఉసిగొలిపి తన స్థలాన్ని ఆక్రమించే ప్రయత్నం చేస్తున్నారని, గత కొంతకాలం క్రితం తన స్థలాన్ని ఆక్రమించే ప్రయత్నం చేసిన కాంగ్రెస్ నేత సమ్మిరెడ్డిపై చెన్నూరు పోలీస్ స్టేషన్లోనే కేసు నమోదైనప్పటికి ఆయన తీరు మార్చుకోకుండా ఎమ్మార్పిఎస్ నాయకులను తన స్థలంలోకి పంపి దౌర్జన్యంగా షెడ్డు ఏర్పాటు చేసారని, ఇదేమని అడిగితే దిక్కున్న చోట చెప్పుకోమని అంటూ ఎమ్మార్పిఎస్ నాయకులు తన పట్ల బెదిరింపులకు పాల్పడుతున్నట్లు భద్రయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వ్యవహారం సామజిక మాద్యమంలో ప్రచారం అవుతుండగా ఎమ్మార్పిఎస్ నాయకుల తీరుపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. జాతి హక్కులు కాపాడుకోవడం కోసం ఏర్పాటు చేసుకున్న కుల సంఘాలను అడ్డం పెట్టుకొని కొందరు దిగజారుడు చర్యలకు పాల్పడడం సమంజసం కాదని, చెన్నూరు పరిసర ప్రాంతాల్లో జరుగుతున్న పలు వివాదాల్లో పలువురు ఎమ్మార్పిఎస్ నాయకులు కలుగజేసుకుంటూ సెటిల్మెంట్లు నిర్వహిస్తూ అమాయకులను బెదిరింపులకు పాల్పడడంతో పాటు అధిక వడ్డీలకు రుణాలు ఇస్తూ ఫైనాన్స్ దందాలు నిర్వహిస్తున్నారని, ఇప్పటికైనా భద్రయ్య ఇచ్చిన పిర్యాదును విచారణ చేసుకొని కుల సంఘాల పేరున సెటిల్మెంట్లు నిర్వహిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## కొనయ్యను మర్యాదపూర్వకంగా కలిసిన సహచట్టం సభ్యులు



**వాంకిడి, ఆగస్టు 5 (ప్రజాజ్యోతి):** కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండల ఏపీఎం కొనయ్య ను సమాచార హక్కు రక్షణ చట్టం 2005 సొసైటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి బొకే అందజేశారు అనంతరం వారు మాట్లాడుతూ మండలంలో సమాచార హక్కు చట్టం అమలు గురించి . సమాచార హక్కు చట్టం బలోపేతం కొరకు తమ సొసైటీ నిరంతరం ప్రభుత్వ అధికారుల సమన్వయంతో కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమం జిల్లా ఉప అధ్యక్షులు జాడి ప్రవీణ్, డివిజన్ సెక్రటరీ తిరుపతి, వాంకిడి మండల అధ్యక్షులు జాడి శ్రీనివాస్ ఉప అధ్యక్షులు జాడి సునీల్,జిల్లా కమిటీ సభ్యులు మున్నా, మండల సెక్రటరీ దుర్గం భీంరావ్ కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.

## ఘనంగా పవిత్రోత్సవములు ప్రారంభం



**దండేపల్లి, ఆగస్టు 5 (ప్రజాజ్యోతి):** మంచిర్యాల జిల్లా,దండేపల్లి మండలం గూడెం గ్రామంలో ఉన్నటువంటి తెలంగాణఅన్నవరంగా ప్రసిద్ధి చెందిన గూడెం శ్రీసత్యనారాయణస్వామి ఆలయంలో పవిత్రోత్సవములు మంగళవారం వైభవముగా ప్రారంభించరు. ఆలయ పవిత్రోత్సవములో భాగంగా మొదటి రోజు అఖండ దీపాస్థపన, విశ్వక్సేనారాధన, వాసుదేవ పుణ్యాహవచనం, ఋత్విక్ వరణం, అంకురార్పణ, మత్సంగ్రహణం, ధ్వజరోహణం, అగ్ని ప్రతిష్ఠ, స్థాపిత దేవతహవనములు,పవిత్ర ఆదివాసం, నిత్య పూర్ణహుతి, హారతి, మంత్ర పుష్పం, తీర్థ ప్రసాద వితరణ నిర్వహించరు. ఈ కార్యక్రమములు యజ్ఞాచార్యులు అభిరామచార్యులు, ముఖ్య అర్చకులుగోవర్ధన రఘు స్వామి, వేద పండితులు నారాయణ శర్మ,భరత్ శర్మ, అర్చకులు జి.సంపత్ స్వామి, జి.సురేష్ స్వామి, వి.రామకృష్ణ స్వామి సురేందర్ స్వామి, కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో సాయి భోజన్



**బెల్లంపల్లి, ఆగస్టు 5 (ప్రజాజ్యోతి):** బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం మధ్యాహ్నం సనాతన ధర్మ బాయిజమ్మ సాయి భక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతలు జనగామ రాజేశ్వరి, దుర్గం సరిత మరియు ట్రస్ట్ సహకారంతో గర్భిణులకు బాలింతలకు, డయాలసిస్ రోగులకు, అన్నార్తులకు సాయి భోజన్ అన్నదానం చేసినట్లు ట్రస్ట్ వ్యవస్థాపకులు ప్రముఖ విద్యావేత్తలు డాక్టర్ కాంపల్లి శంకర్ -రాజేశ్వరి తెలిపారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోని, గర్భిణీలు, బాలింతలు, రోగులు, అన్నార్తులు, ఆసుపత్రి సిబ్బంది, సాయి భోజన్ అన్నదాన కార్యక్రమాన్ని వినియోగించుకున్నారు. ట్రస్ట్ద్వారా "ఆకలితో ఉన్నవారిని అతిథి సత్కారంతో ఆదరిద్దాం-అన్నదానంతో తృప్తి పరుద్దాం" అని ట్రస్ట్ వ్యవస్థాపకులు ప్రముఖ విద్యావేత్తలు డాక్టర్ కాంపల్లి శంకర్-రాజేశ్వరి పిలుపునిచ్చారు. సేవే లక్ష్యం, సేవే మార్గంతో ట్రస్ట్ కొనసాగుతుందని, మానవ సేవే మాధవ సేవ అని త్రవిద్య, శ్రవిద్య, త్రయాక్షర్ సూచించారు ఈ సేవా కార్యక్రమములో ట్రస్ట్ మేనేజర్ బొద్దున సతీష్, సభ్యులు, జేరిపోతుల చంద్రకళ సేవకులు పోతురాజుల తిరుపతి భీమన్న కాడపాక మహేందం, దాతలు పాల్గొన్నారు.

# దబ్బున్నోళ్ళకే మంత్రి ప్రాధాన్యత

**జంగంపెల్లి సంజయ్, ఎన్ఎస్యూఐ నియోజకవర్గ అధ్యక్షుడు**



**చెన్నూరు, ఆగస్టు 5 (ప్రజాజ్యోతి):** డబ్బున్నోళ్ళకే మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ప్రాధాన్యత ఇస్తున్నాడంటూ ఎన్ఎస్యూఐ నియోజకవర్గ అధ్యక్షుడు జంగంపల్లి సంజయ్ ఆరోపించారు. మంత్రి గడ్డం వివేక్ వెంకట స్వామి తీరు పట్ల తీవ్ర నిరాశతో ఎన్ఎస్యూఐకి రాజీనామా చేస్తున్నట్లు సంజయ్ మంగళవారం ప్రకటించారు. ఈ సందర్భంగా సంజయ్ మాట్లాడుతూ, ఏడేళ్లుగా ఎన్ఎస్యూఐలో ఓ మామూలు కార్యకర్తగా సేవలందించి నేడు నియోజకవర్గ అధ్యక్షుడి స్థాయికి ఎదిగి, వివేక్ వెంకటస్వామి గెలుపులో కీలక పాత్ర పోసించిన తమ లాంటి వారివి మంత్రి వివేక్ దృష్టిలో ప్రాధాన్యత లేదని, కేవలం రెడ్డి రావుల వంటి డబ్బున్న వారికే కొమ్ము కాస్తూ మంత్రి వారికే ప్రాధాన్యత చూపిస్తున్నాడని సంజయ్ ఆరోపించారు. పార్టీ గెలుపు కోసం కృషి చేసిన వారికి కాకుండా డబ్బున్న వారికే మంత్రి గడ్డం వివేక్ ప్రాధాన్యత ఇవ్వడం తీవ్ర మనోవేదనకు గురి చేస్తుందని, అందువల్లనే ఎన్ఎస్యూఐ నియోజకవర్గ అధ్యక్షుడి పదవికి రాజీనామా చేస్తున్నట్లు సంజయ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్యూఐ పట్టణ అధ్యక్షుడు మహ్మద్ ఫైవ్, నిఖిల్, సుశాంత్, చెన్నూరి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# మండిపడ్డ ఏఐటీయూసీ నాయకులు




**మందమర్రి , ఆగస్టు 5 (ప్రజాజ్యోతి):** మందమర్రి యువ కార్మికులను సి.ఐ.టి.యూ సంఘం కించపరుస్తుందని ఏ.ఐ.టీ.యూ.సీ బ్రాంచ్ సెక్రటరీ సేలంద్ర సత్యనారాయణ, భీమానాధుని సుదర్శన్, కంది శ్రీనివాస్ ప్రకటన ద్వారా పేర్కొన్నారు. ఏఐటీయూసీ గుర్తింపుని సహించలేకపోతున్న సి.ఐ.టి.యూ నాయకులు తమ సంఘం పై తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలలో భాగంగా తాము కట్టుబడి ఒక్కొక్కటిగా హామీలు నెరవేరుస్తుండటం జీర్ణించుకోలేని వారు బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. రాష్ట్ర అధ్యక్షులు సీతారామయ్య, జనరల్ సెక్రెటరీ కొరిమి రాజ్ కుమార్ లు సి.అండ్.ఎండీ 'ని కలిసి అంశాలను పరిష్కరించాలని కోరినట్లు తెలిపారు.

# గోవా గవర్నర్ అశోక గజపతి రాజుని కలిసిన ఆదిలాబాద్ ఎంపీ జి.నగేష్

**ఆదిలాబాద్ బ్యూరో, ఆగస్టు 5 (ప్రజాజ్యోతి):** గోవా గవర్నర్‌గా పదవీ బాధ్య తలు స్వీకరించిన పూసపాటి అశోక్ గజపతి రాజుకి అదిలా బాద్ ఎంపీ గోడం నగేష్ మ ర్యాద పూర్వకంగా కలసి శుభా కాంక్షలు తెలిపారు. మంగళవారం అశోక్ గజపతి రాజుని కలసిన సందర్భంగా నాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మంత్రులుగా తరువాత పార్లమెంట్ స భ్యులుగా కలసి పని చేసిన అనుబంధం, ఆ సందర్భంగా పాత జ్ఞాపనలను గుర్తు చేస్తూ ఎం పీ గోడం నగేష్ నాన్న కీ. శే. జి. రామారావు తాను కలిసి పనిచే శామని, తరువాత తాను (నగే ష్) కలిసి పని చేశామని అక్క డున్న ఎంపీలతో అశోక్ గజప తిరాజు అన్నారు.



# యువకుడు పై దాడి కేసులో నిందితుని అరెస్ట్

**రామకృష్ణాపూర్, ఆగస్టు 5 (ప్రజాజ్యోతి):** గద్దెరేగడి భవాని రెస్టారెంట్ వద్ద యువకుడు పై దాడికి పాల్పడిన కేసులో ప్రధాన నిందితుడు పంగ శ్రీధర్ ను అరెస్ట్ చేసి న్యాయస్థానంలో హాజరు పరిచినట్లు మందమరి సిఐ శశిధర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం ఆగస్టు 3న రాత్రి పది గంటల ప్రాంతంలో ఊటూరి హరీష్ అనే ట్రాక్టర్ డ్రైవర్ భవాని రెస్టారెంట్ వద్దకు వెళ్ళాడు. అక్కడ ఉన్న శ్రీధర్ తనకు మద్యం ఇప్పించాలని హరీష్ ను కోరగా అందుకు తను నిరాకరించగా పంగ శ్రీధర్ తన స్నేహితులైన కురుమ మహేందర్, కుదురుపాక తిరుపతిలతో కలిసి హరీష్ పై దాడికి పాల్పడి ప్రాణహాని తలపెడతామని బెదిరించడం జరిగిందన్నారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ లో ముగ్గురు నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. ఈ కేసులో పాత నేరచరిత్ర కలిగిన ప్రధాన నిందితుడు పంగ శ్రీధర్ ను అరెస్టు చేసి న్యాయస్థానంలో హాజరు పరచడం జరిగిందని సీఐ వెల్లడించారు. పంగ శ్రీధర్ అనే వ్యక్తిపై గతంలో పలు కేసులు నమోదు కాగా అతనిపై రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్లో రౌడీషీటర్ నమోదు చేయడం జరిగింది తెలిపారు. మిగతా ఇద్దరు నింది తులు కుర్మ మహేందర్, కుదురుపాక తిరు పతిల కోసం గాలిస్తున్నట్లు సీఐ తెలిపారు.



**శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు- సిఐ శశిధర్ రెడ్డి**

చట్టాన్ని తమ చేతిలోకి తీసుకొని శాంతి బాధ్యతలకు భంగం కలిగించే విధంగా ప్రవర్తిస్తే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడానికి వెనకాడబోమని సిఐ శశిధర్ రెడ్డి హెచ్చరించారు. రాత్రి సమయంలో మద్యం సేవించి రోడ్లపై తిరుగుతూ, ప్రజలను ఇబ్బందులకు గురి చేసే వారిని ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. పాత నేరస్తులపై రౌడీ షీటర్ల పై గట్టి నిఘా ఉంచడం జరిగిందని వారి నడవడికలను కదలికలను నిరంతరం పరిశీలిస్తున్నామని సీఐ తెలిపారు.

# తోళ్ళ పరిశ్రమ ప్రారంభించాలి

**మందమర్రి , ఆగస్టు 5 (ప్రజాజ్యోతి):** మందమర్రి నూతన భూగర్భ గనులు, తోళ్ళ పరిశ్రమ ప్రారంభించాలనీ రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా పార్టీ నాయకులు పేర్కొన్నారు. పట్టణంలోనీ ప్రెస్ క్లబ్ వేదికగా మంగళవారం రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా పార్టీ నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుంగ పిండి రమేష్ మాట్లాడుతూ అభివృద్ధికి నోచుకోకుండా మందమర్రి మండలం ఉందని నూతన భూగర్భ గనులు లేక కార్మిక ప్రాంతం కరువు ప్రాంతంగా మారుతుందని అన్నారు. స్థానికంగా ఉపాధి అవకాశాలు లేక ప్రజలు ముఖ్యంగా నిరుద్యోగులు ఇతర ప్రాంతాలకు వలస వెళ్తున్నారని అన్నారు. సంవత్సరాల క్రితం మలుపు పేరుతో లెదర్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేసిన ఆది పాలకుల నిర్లక్ష్యానికి బలైపోయింది అని అన్నారు. భూగర్భ గనులను ఏర్పాటు చేయాలని, తోళ్ళ పరిశ్రమ ప్రారంభించాలనీ ఉపాధి అవకాశాలు అందించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు గుడికందుల తిరుపతి, జిల్లా మైనార్టీ అధ్యక్షులు ఎండి రహమత్ ఖాన్, జిల్లా ఇన్చార్జ్ పులిపాక శ్రీనివాస్, జిల్లా జనరల్ సెక్రెటరీ జరిగే వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి లక్కాకుల శ్రీనివాస్. కన్నూరి కృష్ణ, దర్శనాల వెంకటస్వామి, దుర్గం చరణ్, జాడి రాజయ్య, కుమ్మరి శంకర్ దుగుట కిష్టయ్య, దుర్గం పవన్, జాడి పోచం, దుర్గం శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# తాపీ సంఘం ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ



**తాండూర్, ఆగస్టు 5 (ప్రజాజ్యోతి):** భవన నిర్మాణ కార్మికుల సంగమ్ ఆవిర్భావ దినోత్సవం సదర్భంగా మంగళవారం రోజు తాండూర్ తాపీ సంఘం భవనం వద్ద ఆ సంగం నాయకులూ జెండా ఎగరావేయడం జరిగింది. అనంతరం తాపీ సంగం నాయకులు మాట్లాడుతూ కార్మికుల కోసం 2003 5 ఆగస్టు రోజున కార్మిక సంఘం ఆవిర్భవించింది అప్పటినుండి ఇప్పటివరకు కార్మికుల సంక్షేమం కోసం ఎన్నో పోరాటాలు చేసి కార్మికులకు అండదండగా ఉంటూ కార్మికుల సంక్షేమానికి పాటుపడుతూ రాష్ట్రవ్యాప్తంగా పలు సంక్షేమ పథకాలు కార్మికులకు అందే విధంగా ముందుకు వెళ్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో తాపీ సంఘం నాయకులు అశోక్, తాండూరి మొండయ్య, జాఫర్ ఖాన్ ,వన్నే జాజుల శ్రీనివాస్ పదరి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు

# ఆదివాసి దినోత్సవాన్ని విజయవంతం చేయండి

## ఆదివాసి మహిళా సంఘం సభ్యులు

**ఆదిలాబాద్ బ్యూరో, ఆగస్టు 5 (ప్రజాజ్యోతి):** ఈ నెల 9న జరిగే అంతర్జాతీ య ఆదివాసి దినోత్సవం లో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయ వంతం చేయాలని ఆదివాసి మహిళా సంఘం సభ్యులు వి జ్ఞప్తి చేశారు. మంగళవారం మావుల మండలం కొమురం భీం కాలనీలో ఆదివాసి మహి ళా సంఘాల సభ్యులు ప్రత్యేక సమావేశం అయ్యారు.అంత ర్జాతీయ ఆదివాసి దినోత్సవ వేడుకలు అదిలాబాద్ జిల్లా కేంద్రంలోనీ రెవేన్యూగార్డెన్ లో నిర్వహిస్తున్నట్టు ఆదివాసి మ హిళా సంఘం జిల్లా కమిటీ స భ్యులు తెలిపారు. అదిలాబా ద్ జిల్లా కేంద్రంలోని రెవెన్యూ గార్డెన్, కొమరం భీమ్ (కలెక్టర్) చౌక్ లోనిర్వహించే ప్రపంచ ఆదివాసి దినోత్సవం, సభకు భారీ సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు. అదిలాబాద్ జిల్లా లోని అన్ని మండలాల ఆదివాసి ప్రజలు, మహిళలు విద్యార్థి ని, విద్యార్థులు, యువజనలు, కార్మిక, కర్షక వర్గాల ప్రజలు భారీ ఎత్తున తరలి రావాలని కో రారు. అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవానికి ఆదివాసి సంఘాలూ, 9 తెగల గిరిజన ప్రజలు, ప్రజాసంఘాలు, ప్రజాస్వామిక వాదులు, మేధావులు, బుద్ధి జీవులు,యువజన, విద్యార్థి, మహిళ, కార్మిక, కర్షక సంఘా లు, అన్ని రాజకీయ పార్టీల నే తలు అందరు కూడా ఆహ్వాని తులేనని పేర్కొన్నారు. ఈ కా ర్యక్రమం లోఆదివాసి



మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు గోడం రేణుక, ఆదివాసి మహిళా సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు ఉయిక ఇందిర, ముఖ్య అతిథిగా పాల్గొనగా జిల్లాలోని మం డలాల అధ్యక్ష, ప్రధాన కార్యద ర్శులు పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసిది నోత్సవం సందర్భంగా జిల్లా కేం ద్రంలోని రెవెన్యూ గార్డెన్ అదిలాబాద్‌లో వేడుకలు నిర్వహి స్తున్నట్లు తెలిపారు. అంతర్జా తీయ ఆదివాసి దినోత్సవ వేడుకలకు ఆదివాసి సాంస్కృతిక సాంప్రదాయ నృత్యవేడుకలకు డోలు, సన్నాయి, కాళీ కో మ్, పే ప్రే, తుడుం వాయిద్యా లతో ఘనంగా నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు.

# సాదా సీదాగా సామాజిక తనిఖీ ప్రజావేదిక



**జన్నారం, ఆగస్టు 5 (ప్రజాజ్యోతి):** జన్నారం మండలం కేంద్రంలోని ఎంపీడీవో ఆఫీస్ లో 15 విడిత మహాత్మగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంకు సంబందించి సామాజికి తనిఖీ ప్రజావేదికను మంగళవారం ఎంపీడీవో ఉమార్ షరీఫ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సభకు డీఆర్డీఏ పీడీ కిషన్ చీఫ్ గెస్ట్ గా హాజరయ్యారు. 2024 జనవరి నుండి 2025 మార్చి వరకు 442 రకాల పనులను చేపట్టడం జరిగిదని ఇందులో కూలీల వేతనాల కోసం రూ.72998148 చెల్లించగా మెటీరియల్ పేమెంట్ క్రింద రూ.11724629 ఖర్చు చేశారని మొత్తం ఖర్చు రూ.84722777 లని ఎస్ ఆర్ పీ లు రవి, సాయిలు తెలిపారు. అదే విధంగా 195 పీఆర్ వర్క్స్ తో పాటు సీసీ రోడ్లు చేపట్టం జరిగిందని ఇందులో కూలీల వేతనాలకు రూ.64976 చెల్లించగా మెటీరియల్ పేమెంట్ కు రూ.55 886462 ఖర్చు చేయడం జరిగిందని వీటికి మొత్తం రూ.55951438 ఖర్చు పెట్టడం జరిగిందని సభలో తెలిపారు. ఈ పనులకు సంబంధించి గత ఐదు రోజులుగా తనిఖీ బృందం 29 గ్రామపంచాయితీల్లో కూలీల నేరుగా కలిసి వారికి అందిన వేతనాలను పరిశీలించడమే గాకుండా ఆయా గ్రామాల్లో చేపట్టిన పనులను పరిశీలించి ప్రజా వేదికలో వెల్లడించారు.మండలంలోని లింగయ్యపల్లే, మురిమడుగు, బాదంపెల్లి, లోత్వొర్రే, ధర్మారం, మొర్రిగూడ, చింతగూడ, ఇందన్ పల్లి, రోటిగూడ, తిమ్మాపూర్, హస్టల్ తండా లో మొత్తం 11 గ్రామపంచాయితీల్లో రూ.13 వేల వరకు అక్రమాలు జరిగియాని సభలో తెలిపారు. రేండ్లగూడ గ్రామంలో ఫీల్డ్ అసిస్టెంట్ పక్షపాతంగా వ్యవహరిస్తున్నారని పాత షెడ్డుకు బిల్లులు చెల్లించారని ఆయన పై చర్యలు తీసుకోవాలని అదే గ్రామానికి చెందిన దాముక కరుణాకర్, సుధాకర్ లు పీడీకి ఫిర్యాదు చేశారు. అనంతరం డీఆర్డీఏ పీడీ కిషన్ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం నిరుపేదల కోసం ప్రవేశపెట్టిందని అర్హులైన పేదలందరికి పనులు కల్పించాలని ఎదైన అక్రమాలకు పాల్పడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఉపాధి హామీ జరిగిన పనులను మరోసారి పరిశీలించి అవకతవకలకు పాల్పడినట్లు విచారణలో తెలితే చర్యలు తీసుకుంటామని తెలిపారు. 11 గ్రామపంచాయితీల్లో రూ.13 వేలు అక్రమాలు జరిగినట్లు గుర్తించడం జరిగిందని వీటిని అక్రమాలకు పాల్పడ్డ ఎఫ్ఎ ల నుండి వెంటనే రికవరి చేయాలని ఈజీఎస్ ఆఫీసర్లను అదేశించారు. ఈ కార్యక్రమంలోస్టేట్ టెక్నికల్ మెంబర్ వేణు, మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం లక్ష్మీనారయణ,మండలంలోని అన్ని గ్రామపంచాయితీల సెక్రటరీలు,టెక్నికల్ అసిస్టేంట్లు,ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# అక్రమంగా డీజిల్ నిల్వ చేయడంపై 6ఎ కేసు నమోదు

**జిల్లా అదనపు కలెక్టర్ పి.చంద్రయ్య**



**మంచిర్యాల ప్రతినిధి ఆగస్టు 5 (ప్రజాజ్యోతి):** సరైన అనుమతులు లేకుండా అక్రమంగా డీజిల్ నిల్వ చేయడంపై 6ఎ కేసు నమోదు చేయడం జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య తెలిపారు. మంగళవారం తనిఖీలలో భాగంగా జైపూర్ మండలం కిష్టాపూర్ గ్రామం పరిధిలోని రొమ్మిపూర్ ఆమ్లెట్ గ్రామంలో సరైన అనుమతులు లేకుండా అక్రమంగా డీజిల్ నిల్వ చేసిన మెగా ఇంజనీరింగ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ డీజిల్ బంక్ పై 6ఎ కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ డీజిల్ బంక్ వారు ఫామ్ - బి అనుమతి లేకుండా అక్రమంగా 8 వేల 141 లీటర్ల డీజిల్ ట్యాంకులలో నిలువ చేశారని, తెలంగాణ పెట్రోలియం ప్రోడక్ట్ 2016 ప్రకారం ఎవరైనా 2 వేల 500 లీటర్ల కంటే ఎక్కువ డీజిల్ నిల్వ చేసుకున్నవారు తప్పనిసరిగా లైసెన్స్ తీసుకోవాలని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించి లైసెన్స్ లేకుండా డీజిల్ నిల్వ చేసినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి బ్రహ్మారావు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తల్లిపాల వారోత్స వాలు



**ఖానాపూర్, ఆగస్టు 5 (ప్రజాజ్యోతి):** ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని బర్కత్ పుర అంగన్వాడీలో మంగళవారం సిడిపిఓ నాగలక్ష్మి ఆధ్వర్యంలో జరిగింది తల్లిపాల ప్రతిష్టత గుర్చి నాగలక్ష్మి సూపర్వైజర్ శ్యామల లు వివరించారు అంగన్వాడి సెంటర్ లో లభించే పిల్లల పోషకాహారాలను పొందాలని కోరారు కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ వరలక్ష్మి ఆయా పుష్పలత బాల బాలికలు గర్భిణీ స్త్రీలు తల్లులు హాజరైనారు.

# ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకంపై అవగాహన



**నిర్మల్ జిల్లా ప్రతినిధి , ఆగస్టు 5 (ప్రజాజ్యోతి):** జిల్లాలో మత్స్యకారుల ఆదాయం పెంచే లక్ష్యంతో జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ్ గోపాల్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మంగళ వారం కనకాపూర్, అబ్దుల్లాపూర్ గ్రామాల్లో సమావేశాలు నిర్వహించారు. కిసాన్ క్రెడిట్ కార్డులు, మత్స్యకార సంఘాలకు చెరువుల అభివృద్ధికి రుణాలు, మహిళలకు మత్స్య వ్యవసాయానికి ఆర్థిక సాయం. వెసెల్స్, వలలు, ట్రాలర్ల కోసం బ్యాంకు రుణాలు తదితర అంశాలపై ఎల్ డి ఎం అవగాహన కల్పించారు. ప్రైవేట్ వడ్డీదారుల వద్దకు వెళ్లకుండా బ్యాంకుల నుండి రుణాలు పొందాలని ఆయన కోరారు.

## వాంకిడిలో స్టాలిన్ సినిమా కథను తలపించేలా

# ఫెర్టిలైజర్ షాపుల వ్యాపారం




**ఆసిఫాబాద్, ఆగస్టు 5 (ప్రజాజ్యోతి):** ఆసిఫాబాద్ వాంకిడి మండలంలో ఇదో ఫెర్టిలైజర్ షాపుల్లో అక్రమాలు, రైతుల జేబులను ఫెర్టిలైజర్ షాపు యజమానులు రైతుల జేబులు గుల్ల జరుగుతున్నాయని ఆరోపణలు వస్తున్నాయి. ఇక్కడ ఒక సినిమా స్టోరీని తలపించేలా ఉంటుంది వ్యాపారం. ఫెర్టిలైజర్ షాపు యజమానులు ఒక వాట్సాప్ సోషల్ మీడియా గ్రూప్ క్రియేట్ చేసి తమ వద్దకు మందులు ఇతర వ్యవసాయనికి సంబంధించిన ఎరువులు, విత్తనాలు కొనేందుకు వచ్చిన వారి ఫోన్ వాట్సాప్ ఫోన్ నంబర్లు తీసుకుని తమ షాప్ క్రియేట్ చేసిన పేరుతో గ్రూప్ పేరుని పెట్టుకుని అందరిని కలుపుకుని ప్రతిరోజూ రోజుకు వచ్చే వారిని వారు కొన్న మందులను పట్టుకుని ఉండమని ఫోటో తీసి క్రియేట్ చేసిన గ్రూప్ లో పోస్ట్ చేస్తారు. ఇలా అతను వెళ్ళాక మరో రైతు మరుసటి రోజు లేదా అదే రోజు వచ్చాకా ఈ ఫోటో లేదా గ్రూప్ లో పోస్ట్ చేసిన ఫోటోలను చూపిస్తారు.ఇది బాగుంటుందని పలానా ఫోటో దిగిన రైతు చెప్పాడు. కావాలంటే నువ్వు కూడా చూడు ఫోటో ఉందని చెబుతారు. తర్వాత అదంతా విన్న రైతు నిజమా పలానా రైతు ఆ మందు కొన్నారట బాగుంటుందని వీరు చెబుతున్నారు. బాగోలేక పోతే అతను ఎందుకు కొంటారు. పైగా విల్లు కొన్నట్లు ఫోటో కూడా ఉంది. సరే సేటు నాకు అదే ముందు ఇవ్వు అంటూ అతనికి ఇదే రేటు మరి బ్రాండ్ అని




చెబుతారు. సరే సేటు అతను కొన్నాడు కదా నాకు అదే రేటుకు ఇవ్వు అంటూ. అతను అదే మందును కొనెట్టు ప్రచారం చేస్తారు.ఇలా అతనిది ఫోటో తీసి మరలా అదే క్రియేట్ చేసిన గ్రూప్ లో పోస్ట్ చేస్తారు. ఇలా ఎవరు వచ్చిన ఇలా ప్రచారం చేయడం వెనక తెలియని మోసం రహస్యం దాగి వుందని ఆరోపణలు బయట పడుతున్నారు. ఇది చిరంజీవి నటించిన స్టాలిన్ సినిమా కథ గుర్తుకు వస్తుంది.హీరో సమాజంలో మార్పు తీసుకురావాలని కోరుకుంటాడు. అందుకోసం అతను ఒక సాధారణ సూత్రాన్ని అనుసరిస్తాడు. అవసరమైన ముగ్గురు వ్యక్తులకు సహాయం చేసి, ఆ ముగ్గురు వ్యక్తులు కూడా ముగ్గురికి సహాయం చేయాలని చెబుతాడు. ఈ సినిమా స్టాలిన్ ఎదుర్కొనే సవాళ్లను, అతను సమాజంలో మార్పు తీసుకురావడానికి చేసే ప్రయత్నాలను చుపిస్తుంది.మరి వ్యాపారం కూడా సినిమా కథను తలపించేలా ఉండటం అనేది గమనార్హం. రైతుల అవసరాలకు ఆసరగా చేసుకుని ఎరువులు, విత్తనాలను అధిక ధరలకు అమ్మడం వంటివి జరుగుతున్నాయని రైతుల్లో ఆరోపణలు లేకపోలేదు.ఇవి బయట పెడితే ఫెర్టిలైజర్ షాపు యజమానులు తమకు ఉద్దేరా ఇవ్వరని రైతులు వాపోతున్నారు. చేసేది ఏమి లేక యజమానులు చెప్పిందే ధర కరకండిగా రైతులు పెట్టి మందులు తీసుకెళ్తున్నారు. అడపాదడపా అధికారులు దాడులు చేసి తనిఖీలు చేస్తున్నప్పటికి జరిగే నష్టం జరుగు తుందని రైతులు చెబుతున్నారు. ఎరువులను దళారులను మధ్యలో పెట్టుకుని ప్రైవేటు దందా కొనసాగు తున్నట్లు మండలంలో ఆరోపణలు గుప్పు మంటున్నాయి.వ్యవసాయ సీజన్ రైతున్నల అవసరాన్ని అడ్డం పెట్టుకొని ఫెర్టిలైజర్ వ్యాపారులు రెండింతల ధరలు వసూలు చేస్తున్నారని, రైతులు ఆరోపిస్తున్నారు. మరికొందరు వ్యాపారులు బిల్లుల్లో ఏంఆర్పి ధర రాసి. ప్రైవేటుగా అధిక ధర తీసుకున్న చేసేది ఏం లేదంటున్నారు.ఇలా రైతులను మోసం చేస్తున్నారని అధికారుల వద్ద మోర పెట్టుకున్న ఫలితం లేదని ఆరోపిస్తున్నారు.ఇకనైనా అక్రమాలను అరికట్టేందుకు అధికారులు దాడులు చేసి తనిఖీలు పటిష్టంగా చేయాలని రైతులకు కాపాడాలని కోరుతున్నారు. అధిక ధరలకు మందులు, ఎరువులు విక్రయిస్తే పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేస్తామని అధికారులు హెచ్చరిస్తున్నపటికి జరిగే తంతంగం అంతా జరుగుతున్నట్లు తెలుస్తుంది. అధికారుల పర్యవేక్షణ ఎంతనై కావాల్సి ఉందని రైతులు కోరారు. పోలీసులు రైతులు లైసెన్స్ కలిగిన ఫెర్టిలైజర్ షాపుల్లోనే వ్యవసాయనికి కావలసిన మందులను ఎరువులను కొనాలని పోలీసులు రైతులకు సూచిస్తున్నారు. కొనుగోలు చేసిన వాటికి రశీదు తీసుకోవాలని పోలీసులు చెబుతున్నారు. నకిలీవి అమ్మితే తమకు సమాచారం అధికారులకు ఫిర్యాదు చేయాలంటున్నారు.దీనిపై మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.



# కంది శ్రీనివాస రెడ్డి పుట్టినరోజు వేడుకలు

- కాంగ్రెస్ శ్రేణులు, అభిమానులతో సందడిగా ప్రజాసేవాభవన్
- నియోజకవర్గ నలుమూలల నుండి తరలివచ్చిన ప్రజలు
- భారీ గజమాలతో సత్కారం
- స్వచ్ఛందంగా రక్తదానం దానం చేసిన అభి మానులు
- జన్మదినం సందర్భంగా పట్టణంలో పలు సామాజిక సేవా కార్య క్రమాలు





**ఆదిలాబాద్ బ్యూరో, ఆగస్టు 5 (ప్రజాజ్యోతి):** తాను నిత్యం ప్రజల మధ్యనే ఉంటానని జనం ఆశీస్సులతో నే ఇంతటి అభిమానాన్ని పొం దగలిగానని ఆదిలాబాద్ కాంగ్రె స్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి అన్నారు. మంగళవారం తన పుట్టిన రోజును పురస్కరిం చుకుని నియోజక వర్గ నలుమూలలనుండి పెద్ద సంఖ్యలో తరలివచ్చిన కాంగ్రె స్ శ్రేణులు, అభిమానులు, మి త్రులు, శ్రేయోభిలాషుల మధ్య ఆదిలాబాద్ పట్టణం లోని ప్ర జాసేవాభవన్ లో జరిగిన జన్మ దిన వేడుకలలో ఆయన తన సతీమణి కంది మౌనా శ్రీనివాస రెడ్డి సమేతంగా పాల్గొని అంద రి శుభాకాంక్షల వెల్లు వల మ ధ్య భారీ కేక్ కట్ చేశారు. అం తకు ముందు అభిమానులు క్యాంపు కార్యాలయ ఆవరణ లో కంది శ్రీనివాస రెడ్డి దంప తులను భారీ గజమాలతో స త్కరించారు. అశేషంగా తరలి వచ్చిన శ్రేణులు పూలబొకేలు, శాలువాలతో తమ అభిమాన నేత కంది శ్రీనివాస రెడ్డి దంప తులను సత్కరించి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. తన పుట్టిన రోజుకు తనపై అ భిమానంతో ఇంత పెద్ద సంఖ్య లో తరలివచ్చిన పార్టీ శ్రేణు లు, అభిమానులకు కంది శ్రీని వాస రెడ్డి హృదయ పూర్వక ధ న్యవాదాలు తెలిపారు. తన జ న్మదినాన్ని సేవాదినంగా పాటిం చి పట్టణంలో పలు సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్నట్టు తెలిపారు. ఆదిలాబాద్ నియోజక వర్గ ప్రజల ఆశీస్సులతో ఇంత మంది ప్రజల అభిమానా న్ని సంపాదించడం తనకు ఎనలేని సంతోషాన్ని కలిగిస్తుంద న్నారు. నిత్యం ప్రజా క్షేత్రంలో ఉంటూ ప్రజల సమస్యల పరి ష్కారమే ధ్యేయంగా ముందుకు సాగుతానన్నారు. తాను ఓ డినా గెలిచినా ప్రజల మనిషి నే అన్నారు. నియోజక వర్గ ప్రజలకు ఎవరికి ఎలాంటి అవ సరమొచ్చిన నిత్యం అందుబా టులో ఉంటానన్నారు. మన మంతా ఓ కుటుంబంలా కలిసి మెలసి అనుకున్న లక్ష్యాలను చేరుకుందామన్నారు. నాయకులు కార్యకర్తలను కంటికి రె ప్పలా కాపాడుకుంటానని తెలిపారు. ఇదే ఉత్సాహంతో రానున్న స్థానిక ఎన్నికలలో అంతా కలిసికట్టుగా పనిచేసి పార్టీ అభ్యర్థులను గెలిపించుకుందా మన్నారు. తాను ఎల్లప్పుడూ మీ మనిషినే అని గుర్తు పెట్టు కోవాలన్నారు. ఎల్లకాలం ఇాంటి ఆశీర్వాదం తన పై ఉం డాలని కోరుకుంటున్నానన్నా రు. అనంతరం ఆవరణలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరా న్ని సందర్శించి రక్త దాతలను అభినందించి వారికి ఫౌండేషన్ తరపున ప్రశంసా పత్రాలు అందజేశారు. అనంతరం రిమ్స్ ఆవర ణలోని గణేష్ మందిరా న్ని కంది శ్రీనివాస రెడ్డి దంపతు లు దర్శించి ప్రత్యేక పూజలు చేశారు. రిమ్స్ సత్యసాయి ని త్యాన్నదాన కేంద్రంలో ఆయన జన్మదినాన్ని పురస్కరిం చుకొని అన్నదానం నిర్వహించారు. న్యూహౌ జింగ్ బోర్డ్ కాలనీలో ఆయన అభిమానులు చేపట్టి న అన్నదాన కేంద్రాన్ని సంద ర్శించారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలోని కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కంది శ్రీనివాస రెడ్డికి లడ్డూల తులాభారం

తమ అభిమాన నేత పుట్టిన రోజు వేడు కల సందర్భంగా కం ది శ్రీనివాస రెడ్డి అభిమానులు క్యాంపు కార్యాలయ ఆవరణ లో కంది శ్రీనివాస రెడ్డి దంపతు లను భారీ గజమాలతో సత్క రించారు. అశేషంగా తరలి వ చ్చిన శ్రేణులు పూల బొకేలు, శాలువాలతో సత్కరించి పుట్టి న రోజు శుభాకాంక్షలు తెలిపా రు. అనంతరం అదే ఆవరణ లో అభిమానులు లడ్డూలతో కంది శ్రీనివాస రెడ్డి కి తులాభా రం నిర్వహించారు.

## ఆలయంలో శీనివాస రెడ్డి దంపతుల పూజలు

ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అ సెంబ్లీ ఇన్చార్జి కంది శ్రీనివాస రెడ్డి తన జన్మదినాన్ని పురస్క రించుకొని మంగళవారం రిమ్స్ ఆవరణ లోని గణేష్ మందిరా న్ని సందర్శించారు. ఆలయం లో ప్రత్యేక పూజలు చేశారు. అందరూ సుభిక్షంగా ఉండాలని, పాడిపంటలతో వర్ధిల్లాలని ప్రార్థించారు. అనంతరం తన సతీమణి కంది మౌనా శ్రీనివాస రెడ్డి తో కలిసి రిమ్స్ సత్యసా యి నిత్యాన్నదాన కేంద్రాన్ని సందర్శించారు. పుట్టిన రోజు సందర్భంగా అక్కడ అన్నదా నం నిర్వహించారు.

## సంస్థ అభివృద్ధికి సహకారమందిస్తా

ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అ సెంబ్లీ ఇన్చార్జి కంది శ్రీనివాస రెడ్డి జన్మదినాన్ని పురస్కరిం చుకొని పలుచోట్ల అన్నదానా లు నిర్వహించారు. న్యూ హౌ జింగ్ బోర్డ్ కాలనీ లోని మద ర్సాలో ఆయన అభిమానులు చేపట్టిన అన్న దానకేంద్రాన్ని ఆ యన తన సతీమణితో కలిసి సందర్శించారు. మదర్సా అభి వృద్ధి కోసం ఎప్పుడు ఎలాంటి సహకారం కావాలన్న తాను అందించేందుకు సిద్ధంగా ఉ న్నానన్నారు.

## వృ ద్ధాశ్రమంలలో బిస్కెట్ ప్యాకెట్లు పండ్లు పంపిణీ

ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అ సెంబ్లీ ఇన్చార్జి కంది శ్రీనివాస రెడ్డి తన జన్మదినాన్ని పురస్క రించుకొని ఆదిలాబాద్ పట్టణంలో పలుచోట్ల సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టారు. తన జన్మదినం సేవాదినంగా పాటిస్తున్నానన్నారు. మంగ ళవారం సాయంత్రం పట్టణం లోని కేఆర్కే కాలనీ లో గల వృ ద్ధాశ్రమాన్ని కంది శ్రీనివాస రెడ్డి దంపతులు సందర్శించారు. వృద్ధులకు పండ్లు , బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేశారు.





### కాంగ్రెస్ పార్టీ ప్రజాధారణ చూడలేక

# టిఆర్ఎస్ బిజెపిల అసత్యపు ఆరోపణలు



**ఖానాపూర్, ఆగస్టు 5 (ప్రజాజ్యోతి):** ఖానాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాదరణ చూసి ఓర్వలేకనే ప్రతిపక్ష బి ఆర్ఎస్ బిజెపి పార్టీలు చౌకబారు ఆరోపణలు చేస్తున్నారని ఖానాపూర్ మండల పార్టీ అధ్యక్షులు దోనికేని దయా నంద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలే కరుల సమావేశంలో అన్నారు పదేళ్ల టిఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వని వ్యక్తులు విమర్శించడం విడ్డూరమని జనహిత పాదా యాత్ర ద్వారా ప్రజలకు దగ్గర అయ్యేం దుకు తాము చేసిన పనులను ప్రచారం చేయ డంలో తప్పేంటని ప్రశ్నించారు 6 గ్యారంటీలో ఒక్కొక్కటిగా నెరవేస్తున్నామని రానున్న రోజుల్లో పూర్తి చేస్తామన్నారు బిజెపి పార్టీ మానవతా విలువల్ని పక్కనపెట్టి పార్టీ ప్రయోజ నాలను పెంపొందించేందుకు మతా లను రెచ్చగొట్టే విధంగా ప్రవర్తించడం ప్రజలు గమనిస్తున్నార న్నారు ఈ రెండు పార్టీలు ఖానాపూర్కు అభివృద్ధి చేసినట్లు ఊహించు కొని అనవసరపు ఆరోపణలు స్థానిక ఎన్నికల్లో పబ్బం గడిపేం దుకు చేస్తున్నాయని విమర్శించారు ఇటీవల గాందేయ వాది మీనాక్షి నటరాజన్ ప్రజాహిత యాత్రలో భాగంగా పట్టణములలో గల ప్రతి విగ్రహాలకు గాంధీ అంబేద్కర్ శివాజీ రాజీవ్ గాంధీలవి గౌరవించి పూలమాలలు వేస్తే శివాజీ విగ్రహానికి మతతత్వ రంగు వేశారని పాలాభిషేకం చేసి మతాలు రెచ్చగొట్టే సంస్కృతి మంచిది కాదని హెచ్చరించారు శివాజీ విగ్ర హాన్ని ఆరాధించ నట్లయితే అప్పుడు కాంగ్రెస్ మతతత్వ పార్టీఅని శివాజీ విగ్రహాన్ని పట్టించు కోలేదని విమర్శించే వారిని గుర్తు చేశారు. ఆ విగ్రహాన్ని ఆరాధించి పూలమాలకృత చేస్తే దాన్ని భూతద్దంలో పెట్టి తప్పు చూపించడం సిగ్గుచేటని ఇలాంటి చౌకబారు చర్యలు భవి ష్యత్తులో పూనుకో రాదని బిజెపి బజరంగ్ దళ్ పార్టీలకు హితవు పలి కారు కేవలం రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పబ్బం గడిపేందుకు చేస్తున్న బిజెపి బిఆర్ఎస్ పార్టీల అసత్యపు ఆరోపణలు ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దొనకేని దయానందు, ఆత్మ కమిటీ చైర్మన్ తోట సత్యం మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు మాజీద్ మాజీ మున్సిపల్ చైర్మన్ అంకం రాజేందర్ వైస్ చైర్మన్ కావలి సంతోష్ తాజా మాజీ కౌన్సిలర్ శంకర్ కడార్ల గంగ నరసయ్య షౌకత్ పాషా మదిరె సత్యనా రాయణ బాలసంకుల రాజేందర్ శెట్టి శ్యామ్ రావు ద్యావతి రాజేశ్వర్ షబ్బీర్ పాషా సలీం ఖాన్ పాల్గొన్నారు.

### ప్రజల ఆరోగ్యం పట్ల

# అప్రమత్తంగా ఉండాలి: వైద్యులు జితేంద్ర రెడ్డి

**నార్నూర్, ఆగస్టు 5 (ప్రజాజ్యోతి):** మండలం ప్రభుత్వం ఆసుపత్రిలో లో ఆశా కార్యకర్తలు మరియు వైద్య సిబ్బందికి సలహాలు, సూచనలు చేస్తున్న వైద్యాధికారి జితేంద్ర రెడ్డి వర్షాకా లంలో గ్రామీణప్రాంత ప్రజల ఆరోగ్యం పట్ల ఆప్రమత్తంగా ఉండాలని అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆనుపత్రిలో ఆశా కార్యకర్తలు వైద్య సిబ్బందితో సమావేశమయ్యారు. వర్ష కాలంలో మలేరియా, డెంగ్యూ టైపాయిడ్, డయేరియా వంటి వ్యాధులు సంభవించగ అవకాశాలున్నాయని, గ్రామాల్లో పరిసరాల పరి శుభ్రత, వ్యక్తిగత శుభ్రత పాటించే విధంగా ప్రజలకుఅవగాహన,కల్పించాలన్నారు. రోడ్డు సౌకర్యం లేని గ్రామాల్లో ప్రసవ సమయం దగ్గరున్న గర్భిణీ స్త్రీలు, దీర్ఘకాలిక రోగులను గుర్తుంచి ముందస్తుగా ఆరోగ్య కేంద్రానికి తరలించాలని సూచించారు. వర్షాకాలంలో వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండి ప్రజల ఆరోగ్యంపై దృష్టిసారించాలన్నారు. ఈ కార్యక్రమంలో సి హెచ్ ఓ లక్ష్మి. హెచ్ఈఓ తులసి దాస్, హెల్త్ సూపర్ వైజర్, చౌహన్ చరణ్ దాస్,, సత్య వ్వ, గణేష్ కుమారి, ఎం ఎల్ హెచ్ పి హిమబిందు, ప్రియంకా మరియు వైద్య, సిబ్బంది ఆశా కార్యకర్తలు తదితరులు పాలుగున్నార



# విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి





జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**కొమరం భీం జిల్లా ప్రతినిధి, ఆగస్టు 5 (ప్రజాజ్యోతి):** ప్రభుత్వ పాఠశాలలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధన అందించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు కొమరం భీమ్ జిల్లాలోని ఆసిఫాబాద్ మండలం చిర్రకుంట గ్రామంలో గల మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలను ఆకస్మికంగా సందర్శించి తరగతి గదులు, వంటశాల రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు సందర్భంగా కొమరం భీమ్ జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని వర్షాకాలం దృష్ట్యా విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ద్వారా అన్ని ప్రభుత్వ పాఠశాలలలో సకల సదుపాయాలు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందించేందుకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనంలో మెనూ ప్రకారం పోషక విలువలు కలిగిన ఆహారం ఉండేలా పర్యవేక్షించాలని, విద్యార్థులకు శుద్ధమైన త్రాగునీటిని అందించాలని తెలిపారు. విద్యార్థులకు కట్టెల పొయ్యి పై మధ్యాహ్నం భోజనం వండటాన్ని గమనించి రేపటి నుండి గ్యాస్ పైన వంట చేయాలని నిర్వాహకులకు సూచించారు. 7వ తరగతి గదిని సందర్శించి విద్యార్థులను గణితం సబ్జెక్టులో పలు ప్రశ్నలు అడగడంతో పాటు బోర్డుపై విద్యార్థులతో జవాబులు చేయించారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో ఉపాధ్యాయులు విద్యాబోధన చేయాలని, విద్యార్థులకు పాఠశాలకు గైర్హాజరు కాకుండా వారి తల్లిదండ్రులతో ప్రతిరోజు మాట్లాడాలని, బడి ఈడు పిల్లలు బడి బయట లేకుండా చూడాలని తెలిపారు. విద్యాశాఖ అధికారులు ఉదయ్ బాబు పాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడుల్లో విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి



అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్

**నిర్మల్ జిల్లా ప్రతినిధి , ఆగస్టు 5 (ప్రజాజ్యోతి):** జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులందరికీ తగిన మౌలిక సదుపాయాలు కల్పించాలని అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు. మంగళవారం రాత్రి కలెక్టరేట్ సమావేశ మందిరంలో విద్యాసంస్థలపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ, విద్యార్థులకు త్రాగునీరు, మరుగుదొడ్లు, పారిశుద్ధ్యం వంటి మౌలిక వసతులు తప్పనిసరిగా ఉండాలని అన్నారు. ఉపాధ్యాయులు సమయానికి పాఠశాలకు రావాలని, విద్యార్థుల హాజరును వందశాతానికి చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో అన్ని జెడ్పీ పాఠశాలల్లో బాలశక్తి కార్యక్రమం ప్రారంభించామని, దీనిని విజయవంతంగా అమలు చేయాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదన్నారు. వచ్చే వారం నుండి గుడ్ టచ్-బ్యాడ్ టచ్ పై విద్యార్థులకు అవగాహన కల్పించనున్నట్లు చెప్పారు. పదవ తరగతి విద్యార్థులను ఇప్పటి నుంచే బోర్డు పరీక్షల కోసం ప్రణాళికాబద్ధంగా సిద్ధం చేయాలన్నారు. మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం నాణ్యంగా అందించాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో డీఈవో పి. రామారావు, ఎంఈఓలు, ప్రధానోపాధ్యాయులు, కేజీబీవీ అధికారులు, విద్యాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.



# ఆదివాసీ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

**బెజ్జూర్, ఆగస్టు 5 (ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలోని ఆదివాసీ భవనం లో మంగళవారం మండల మెడి కొడప శంకర్ అధ్వర్యంలో రాష్ట్ర, జిల్లా నాయకుల సమక్షంలో ఆగష్టు 9 ప్రపంచ ఆదివాసీ దినోత్సవ కరపత్రాలను విడుదల చేయడం జరిగింది.అనంతరం ఆదివాసీ నాయకులు మాట్లాడుతూ ఆదివాసులకు ప్రత్యేకమైన రోజు ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసీ దినోత్సవం ఆరోజు బెజ్జూర్ మండల కేంద్రంలో ఉన్న ఆదివాసీ తెగలు కోయ, కొలవార్, పర్ధాన్ ప్రజలందరూ తమ గ్రామాలలో ఘనంగా నిర్వహించి. అనంతరం బెజ్జూర్ మండల కేంద్రంలో భారీ ఎత్తున నిర్వహించే ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకల్లో తరలి వచ్చి పాల్గొని విజయవంతం చేయాలని వారు అన్నారు.ఆదివాసీ సంస్కృతి సంప్రదాయాలు కాపాడుకుంటూ పాటిస్తూ ప్రపంచానికి చాటి చెబుతూ, ఆదివాసులు ఐక్యమత్యంతో ఉంటూ తమ హక్కులను కాపాడుకుంటూ ముందుకు సాగాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాజ్ గొండ్ సేవా సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెందోర్ సుధాకర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొడప విశ్వేశ్వర్ రావు,



మరియు బృందం, గోండ్ వాన పంచాయతీ రాయి సెంటర్ జిల్లా మెడి కుర్సింగ మోతిరం మరియు బృందం, బెజ్జూర్ మరియు పెంచికల్ పెట్ సార్ మెడిలు, కొలవార్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆత్రం భక్కయ మరియు కొలవార్ సంఘ నాయకులు, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు పోర్తేటీ శ్రీదేవి, మహిళ సంఘం అధ్యక్షురాలు ఏనుక అమృత, తుడుం దెబ్బ నాయకులు, ఆదివాసీ సర్పంచులు, పాల్గొన్నారు.

# జన సురక్ష గ్రామీణ ప్రజలకు ఒక వరం

## రీజినల్ మేనేజర్ రామచంద్రా రావు



**ఆదిలాబాద్ బ్యూరో, ఆగస్టు 5 (ప్రజాజ్యోతి):** ప్రభుత్వాల సహకారంతో గ్రా మాలలో జన సురక్ష కార్యక్ర మం బ్యాంకులకు సంబంధించిన అంశాలపై అవగాహన నిర్వహించడం వల్ల గ్రామీణ ప్రజ లకు ఉపయోగకరమని అదిలాబాద్ రీజినల్ మేనేజర్ రామచంద్రరావు తెలిపారు. ఆర్బిఐ సహకారంతో ఆర్థిక అక్షరా స్యత నిర్వహిస్తున్న జన సురక్ష కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. భారతదేశంలో ప్రతి ఒక్కరు అకౌంట్ కలిగి ఉండాలన్న ఉద్దేశంతో జన్‌ధన్ ఖాతాలు ఉచితంగా ఇవ్వనున్నట్టు వివరించారు. ప్రభుత్వా లు ప్రవేశపెట్టిన సామాజిక, భద్రత బీమా పథకాలు ప్రతి ఒక రు చేయించుకోవాలని తెలిపా రు. సైబర్ క్రైమ్ మోసాలకు గురికాకుండా జాగ్రత్తలు పడాలని అటువంటి మోసపూరిత ఫోన్ కాల్స్ వస్తే స్పందించ వద్దన్నారు. ఫోన్‌కు వచ్చే లింక్స్ ఏపీకే ఫైల్స్ ఓపెన్ చేయకూడదని, ఓ టిపి ఎవరికి చెప్పవద్దని, అటు వంటి రాంగ్ కాల్స్ వస్తే సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930కు సమాచారం అందించి జాగ్రత్తలు పడాలని వివరిం చారు. ఖా తాదారులు నామినీలను తప్ప కుండా పెట్టుకోవాలన్నారు. లీడ్ డిస్టిక్ మేనేజర్ ఉత్పల్ కుమార్ దామ్ మాట్లాడుతూ ఖాతాదారులు కేవైసీ చేయించు కోవాలన్నారు. ఆర్థిక అక్షరాస్య త పాటిస్తూ అభివృద్ధి చెందాలని వివరించారు. ఎల్‌డిఎం ఉత్పల్ కు మార్, సిబ్బంది విజయ్, సునీ ల్, ఇచ్చోడ బ్యాంక్ మేనేజర్ నాగభూషణ్, మాజీ సర్పంచ్ అడవ్ మారుతి, సి ఎఫ్ ఎల్ కౌన్సిలర్స్ వర్ని సంతోష్, అర వింద్ గౌడ్, ప్రసాద్, ఎస్బిఐ సి ఎస్ పి సాగర్, గ్రామస్తులు ద త్తారామ్, దేవ్ రావు, అప్సర్ ఖాన్, నజీర్ ఖాన్, బి సంతోష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# జిల్లా విద్యాశాఖ అధికారిగా అదనపు బాధ్యతలు స్వీకరించిన అదనపు కలెక్టర్



**కొమరం భీమ్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 5 (ప్రజాజ్యోతి):** కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారిగా జిల్లా అదనపు కలెక్టర్ (స్థానికసంస్థలు) దీపక్ తివారి అదనపు పూర్తి బాధ్యతలు స్వీకరించారు సందర్భంగా కొమరం భీమ్ జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో విద్యా వ్యవస్థను పటిష్ట పరిచేందుకు, విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెనూ ప్రకారం పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. 10వ తరగతి వార్షిక పరీక్షల కొరకు విద్యార్థులపై ఇప్పటి నుండి ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు . జిల్లా విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా విద్యాశాఖ అధికారులు శుభాకాంక్షలు తెలిపారు .

# మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో పట్టణంలో రెండవ దఫా దోమల పిచికారి



**ఖానాపూర్, ఆగస్టు 5 (ప్రజాజ్యోతి):** పట్టణ ప్రజలకు వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు సో కాకుండా దోమల నివార ణకు ఖానాపూర్ మున్సిపల్ కమిష నర్ సుందర్ సింగ్ ఆదేశాల మేరకు మిషన్ తో దోమల పిచికారి చేశారు మంగళవారం మధ్యాహ్నం నుంచే పట్టణంలోని ఒకటో వార్డు నుండి 12 వార్డులో ఆధునిక మిషనరీ వాహనంతో దోమల్ని పారదోలే పొగను పిచికారి చేశామని సానిటేషన్ సూపర్వైజర్ మానాల శంకర్ సానిటేషన్ ఇన్స్పెక్టర్ ఫిరోజ్ మొక్కలు నాటే విభాగ సిబ్బంది చేతన్ తో పాటు పలువురు మున్సిపల్ కార్మిక సిబ్బందితోకలిసి పిచికారి చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ గత వారం క్రితం వార్డుల వారీగా చేసినప్పటికీ మధ్యలో అధిక వర్షాల వల్ల వర్షపు నీరు గుంతల్లో చేరి దోమలు ఎక్కువ కావడంతో ప్రజలు కోరిన మేర తిరిగి రెండవ దఫా మంగళవారం ప్రారంభించామని మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్ ఆదేశాలతో అన్ని వార్డుల్లో పిచికారి పూర్తి చేస్తామని మున్సిపల్ సిబ్బంది తెలిపారు.

## ఇందిరమ్మ ఇండ్ల గృహ నిర్మాణ పనులను సందర్శించిన

### సిర్పూర్ (టి)ఎంపీడీవో పి. సత్యనారాయణ



**సిర్పూర్(టి) ఆగస్టు 5 (ప్రజాజ్యోతి):** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) మండల కేంద్రంలోని వెంకట్రావుపేట్ గ్రామంలో లబ్ధిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను హౌసింగ్ ఏఈ షజీ ఉద్దీన్ పంచాయతీ సెక్రెటరీ సందీప్ లతో కలిసి సందర్శించిన ఎంపీడీవో పి. సత్యనారాయణ, అనంతరం వారు మాట్లాడుతూ! నిర్మాణ పనుల వేగం పెంచాలని, త్వరగా పూర్తి చేయాలని అన్నారు. అదేవిధంగా మండలంలోని చీలపల్లి గ్రామంలో ఉన్న మండల పరిషత్ ప్రాథమి కోన్నత పాఠశాలను సందర్శించారు ఉపాధ్యాయుల, సిబ్బంది విద్యార్థుల అటెండెన్స్ లు పరిశీలించి మెనూ ప్రకారం వడ్డించాలని అన్నారు. విద్యార్థులకు స్వచ్ఛమైన క్వాలిటీ భోజనాన్ని అందించాలని అన్నారు. అదే విధంగా కిచెన్ రూమ్ పరిశీలించి పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. కార్యక్రమంలో, హౌసింగ్ ఏఈ షజీ ఉద్దీన్, పంచాయతీ సెక్రెటరీ సందీప్, సాయి కృష్ణ పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాఠశాల సిబ్బంది,విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ముర్రుపాలలో రోగనిరోధక శక్తి పిల్లలకు ఎక్కువగా ఉంటుంది

### ఖమనాలో తల్లిపాల వారోత్సవాలు, అన్నప్రసాదం



**వాంకిడి, ఆగస్టు 5 (ప్రజాజ్యోతి):** వాంకిడి మండలంలోని ఖమనా, గొల్లగూడ గల 4 సెంటర్లో సెక్టర్ కానర్ గమ మంగళవారం తల్లిపాల వారోత్సవాలు, అన్నప్రసాదం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ సావిత్రబాయి, నిర్మల మాట్లాడుతూ డెలివరీ అయిన తరువాత ఒక గంటలోపు వచ్చేపాలను ముర్రుపాలు అంటారని తెలిపారు. ఆ పాలలో రోగనిరోధక శక్తి పిల్లలకు ఎక్కువగా ఉంటుందన్నారు. ఈ పాలు తాగడం వలన పిల్లలలో జ్ఞాపకశక్తి పెరుగుతుందని,పిల్లలు ఆరోగ్యంగా ఉంటారన్నారు. అలాగే తల్లులకు డెలివరీ తర్వాత వచ్చే ఆరోగ్య సమస్యలు ఏమి రావని సూచించారు. పిల్లలకు అక్షరాభ్యాసం, అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. అంగన్వాడీ టీచర్స్ ,గ్రామస్తులు గర్భిణీలు పాల్గొన్నారు.

## నల్లుల సంగీత ఆధ్వర్యంలో అల్పాహారం పంపిణీ

బెల్లంపల్లి, ఆగస్టు 05(ప్రజాజ్యోతి) బెల్లంపల్లి కాంట్రా చౌరస్తాలో న్యాయవాది, బిజెపి నాయకురాలు నల్లుల సంగీత ఆధ్వర్యంలో ఉదయం అల్పాహారం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తెలంగాణ నూతన అధ్యక్షుడు రామచంద్ర రావు మొట్టమొదటి సారిగా మంచిర్యాల జిల్లాకు విచ్చేస్తున్న సందర్భంగా బెల్లంపల్లిలో అల్పాహారం పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నామని అదేవిధంగా మోడీ క్యాంటీన్ అంటే ప్రజాసేవ కోసమే అని, బీదవారికి విద్యార్థులకు అన్ని వర్గాల ప్రజలకు అండదండలుగా ఉండాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమం మొదలుపెట్టామని తెలిపారు. భారత దేశం మోడీ అభివృద్ధి చూసి ప్రపంచ దేశాలు భారతదేశం వైపు చూస్తున్నాయని,ఆ గొప్పతనం మోడీది అని, అందుకే మోడీ అంటే ప్రజల్లో అపార నమ్మకం అని ఈ సందర్భంగా వారు తెలిపారు. మోడీ క్యాంటీన్ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు ప్రజలకు అందిస్తామని ఆమె తెలిపారు. అదేవిధంగా ఘర్ ఘర్ తిరంగ యాత్రపై హైదరాబాద్ లోని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి కార్యాశాల లో భాగంగా మంచిర్యాల జిల్లా తరఫున పాల్గొనడం జరిగిందని వారు తెలిపారు.

# దారి చూపుతున్న ఇంద్రా మహిళా శక్తి

- కోటా (కే) లో పౌల్ట్రీ బ్యాక్ యార్డ్ మదర్ యూనిట్ షెడ్
- నేడు ప్రారంభోత్సవం
- హాజరు కానున్న జిల్లా కలెక్టర్, డిఆర్ డిఓ పిడి





**ఆదిలాబాద్ బ్యూరో, ఆగస్టు 5, (ప్రజా జ్యోతి)** ఆర్థికంగా వెనుకబ8డి ఉన్న మహిళలకు ఇంద్రా మహిళా శక్తి అండగా నిలుస్తుంది. మహి ళలకు స్వయం ఉపాధిని కల్పి స్తూ దారి చూపుతుంది. ఇందు లో భాగంగా 2024 -2025 ఆ ర్థిక సంవత్సరంలో సోనాల మండలంలోని కోట (కే) గ్రా మంలోని వైష్ణవి గ్రామ సంఘం పరిధిలోని ఓం గణేశాయ స్వ యం సహాయక సంఘంలోని సభ్యురాలు అయిన కుపసే శ కుంతలా బాయి ముందుకు రావడంతో గత సంవత్సరం జిల్లా కలెక్టర్ రాజీర్షి షా, పిడి డిఆర్డి ఓ రాథోడ్ రవీందర్ లు ఆదిలాబాద్ కి పిలిపించి వారి తో ప్రత్యక్షంగా మాట్లాడి ఇందిరా మహిళా శక్తిలో కార్యక్రమా లు అమల్లో భాగంగా నచ్చిన యూనిట్ వారికి తగువిధంగా పీఎం ఎఫ్ఎంఈ, పిఎంఈజిపి, స్త్రీనిది బ్యాంకు రుణాలతో యూనిట్ పెట్టు కోవడానికి అ వకాశం కల్పించారు. దీంతో కుప్సే పంచపు లాభాయి తన భర్త, మరిది సహకారంతో ఈ టీజీబీ సోనాల బ్యాంక్ మేనేజ ర్ నరేంద్ర శర్మతో బ్యాక్ యార్డ్ పౌల్ట్రీ మదర్ యూనిట్ ఏర్పా టుకు ముందుకు వచ్చింది. కుప్స్ పంచపుల బాయి జిల్లా పరిశ్రమల అధికారి పద్మ భూ షణ్ రాజ్, పశు వైద్య అధికారి డాక్టర్ బాణావతి కిషన్, ను డిపిఆర్ ప్రిపేర్ చేసి టీజీబీ సో నాల బ్యాంకులో దరఖాస్తు చేశారు. దీంతో మేనేజర్ నరేం ద్ర శర్మ పౌల్ట్రీ మదర్ యూనిట్ ఏర్పాటుకు సన్నాహాలు చేశా రు. ఆ తర్వాత జిల్లా కలెక్టర్, పిడి డి ఆర్ డి ఓ ఇందిరా మ హిళా శక్తి కార్యక్రమంలో పౌల్ట్రీ బ్యాక్ యాడ్ మదర్ యూనిట్ స్థాపించడానికి ముందుకు వ చ్చిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో నుంచి పౌల్ట్రీ షడ్ నిర్మాణం కోసం 3 లక్షల రూపాయలు మంజూరు చే యాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ రాజర్ష షా ఆదేశాలు తో కుప్స్ పంచపుల్ బాయి ఉపాధి హామీ ఏపీఓ జగదే రావుని కలిసి పౌల్ట్రీ షెడ్ నిర్మా ణం కోసం మార్కౌట్ వేయిం చుకొని షెడ్ నిర్మాణం పూర్తి చే శారు. నేడు (బుధవారం) స్వ యంగా జిల్లా కలెక్టర్ రాజిర్షి షా,డిఆర్ డిఇ రాథోడ్ రవీంద ర్, జిల్లా జిఎం పద్మభూషణ్ రాజ్, డిపిఎం సుగంధ, నరేంద్ర శర్మ, ఏపీఎంలు మాధవ్, రత న్ సింగ్, ఈ జి ఎస్ జగదేవ్, డి ఆర్ పి శివశంకర్, సీసీ వివో ఏ సహాయ సహకారాలతో 8 లక్షల రూపాయలతో బ్యాక్ యాడ్ పౌల్ట్రీ మదర్ యూనిట్ స్థాపించనున్నారు. స్వయం ఉపాధి లభించినందుకు, జిల్లా కలెక్టర్ గిరిజనులు ఎక్కువగా నివసించే గ్రామమైన సోనాల మండల కోట(కె) గ్రామంలో ప్రా రంభోత్సవానికి వస్తున్న శుభ సందర్భంగా కుప్సే శకుంతల జిల్లా కలెక్టర్లకు, జిల్లా స్థాయి అధికారులకు బ్యాంక్ మేనేజర్ కు ఐకెపి డిపిఎం ఏపీఎం సీసీలకు ధన్యవాదాలు తెలి పారు.

## దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించాలని ధర్నా



**నస్పూర్, ఆగస్టు 5 (ప్రజాజ్యోతి):** ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యుఎస్పిసి) ఆధ్వర్యంలో కలెక్టర్ ఆఫీసు ముందు ధర్నా నిర్వహించారు. మంగళవారం మంచిర్యాల కలెక్టర్ ఆఫీసు ముందు నిర్వహించిన ధర్నాలో యుఎస్పీసీ నాయకులు మాట్లాడుతూ, రాష్ట్రంలో పాఠశాలలు, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రాలు సమర్పించమని, పాఠశాలలు, ఉపాధ్యాయులకు సంబంధించిన పలు సమస్యలు అపరిష్కృతంగా ఉన్నాయని, ప్రజలందరికీ అందుబాటులో ఉన్న ప్రభుత్వ, జిల్లా పరిషత్, మండల పరిషత్, పాఠశాలల పట్ల తల్లిదండ్రుల్లో విశ్వాసం కలిగించలేక పోతున్నామని, ఉపాధ్యాయుల్లో అశాంతి, అసంతృప్తి తీవ్రమవుతున్నాయన్నారు. ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యుఎస్పీసీ) ఆధ్వర్యంలో దశలవారీ ఆందోళనలో భగాంగ – జిల్లా కేంద్రంలో ఉపాధ్యాయుల ధర్నా,– వినతిపత్రం అందించడం చేస్తున్నమన్నారు. ఈ కార్యక్రమంలో యుఎస్పీసీ జిల్లా నాయకులు మోతె జయకృష్ణ, ఆసంపెల్లి రమేష్, బొల్లంపల్లి కుమార్, పొడేటి సంజీవ్, రాజవేణు, ప్రకాశ్, అప్పారావు పాల్గొన్నారు.

## కలెక్టర్ రాజర్షి షాను సన్మానించిన సోయం బాపూరావు

**ఆదిలాబాద్ బ్యూరో, ఆగస్టు 5 (ప్రజాజ్యోతి):** ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజ ర్షి షా ఢిల్లీలో నీతి అ యోగ్ రా ష్ట్ర స్థాయి సంపూర్ణతఅభియా న్ సమ్మాన్ సమరహెూ కింద బంగారు పతకం అవార్డును తీసుకున్నారు. దింతో మాజీ ఎంపీ, మాజీ ఎమ్మెల్యే, రాజ్ గోండ్ సేవా సమితి రాష్ట్ర అధ్య క్షులు సోయం బాపూ రావు మంగళవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో మర్యాద పూ ర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శు భాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట రాజ్ గోం డ్ సేవా సమితి రాష్ట్ర ఉపా ధ్యక్షులు సెడ్మకి ఆనంద్ రావు, డాక్టర్ బాలాజీ తదితరులు ఉన్నారు.



## వయోవృద్ధుల సంక్షేమం కొరకు

# మల్టీ సర్వీస్ డే కేర్ సెంటర్ ఏర్పాటుకు స్వచ్ఛంద సంస్థల ఎంపిక

### జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**కొమరం భీమ్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 5 (ప్రజాజ్యోతి):** కొమరం భీమ్ జిల్లాలో వయోవృద్ధుల సంక్షేమం కోసం మల్టీ సర్వీస్ డే కేర్ సెంటర్ ఏర్పాటు కొరకు స్వచ్ఛంద సంస్థల ఎంపిక జరిగిందని కొమరం భీమ్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే తెలిపారు వయోవృద్ధుల సంక్షేమం కోసం రాష్ట్ర కార్యచరణ ప్రణాళికా పరిధిలో అటల్ వయో అభ్యుదయ యోజన లో భాగంగా 50 మంది వయోవృద్ధుల కోసం మల్టీ సర్వీస్ డే కేర్ సెంటర్ ఏర్పాటు కొరకు నిర్వహించిన జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి ఆడెపు భాస్కర్ తో కలిసి హాజరయ్యారు సందర్భంగా కొమరం భీమ్ జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వయోవృద్ధుల కొరకు మల్టీ సర్వీస్ డే కేర్ సెంటర్ ఏర్పాటు చేసేందుకు స్వచ్ఛంద సంస్థల ఎంపిక కొరకు సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో సమావేశం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఇందు కొరకు అందిన 3 స్వచ్ఛంద సంస్థల దరఖాస్తులు సంబంధిత పత్రాలు, అర్హత ప్రమాణాలను



పరిశీలించి ధ్రువీకరించడం జరిగిందని తెలిపారు కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అట్రాసిటీ బాధితులకు తక్షణమే నష్టపరిహారం అందించాలి

## జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే





**కొమరం భీం జిల్లా ప్రతినిధి, ఆగస్టు 5 (ప్రజాజ్యోతి):** అట్రాసిటీ బాధితులకు తక్షణమే నష్ట పరిహారం అందించి భరోసా కల్పించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే ఉన్నారు కొమరం భీమ్ జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా షెడ్యూల్డ్ కులముల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎస్.సి., ఎస్.టి. అట్రాసిటీ కేసుల సమావేశానికి జిల్లా ఎస్.పి. కాంతిలాల్ సుభాష్, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, అదనపు ఎస్.పి. చిత్తరంజన్, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు లతో కలిసి హాజరై జిల్లా స్థాయి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు అధికారులతో సమీక్షించారు సందర్భంగా కొమరం భీమ్ జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అట్రాసిటీ బాధితులకు తక్షణమే న్యాయ సహాయం అందించి బాధితులకు భరోసా కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని బాధితులకు నష్టపరిహారం అందించే విధంగా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ప్రతి నెల 30వ తేదీన ప్రతి మండలంలోని ఒక గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని అట్రాసిటీ చట్టాలపై అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు మహిళల అక్రమ రవాణా జిల్లాలో డ్రగ్స్ నియంత్రణ గంజాయి వంటి నిషేధిత పదార్థాలను నియంత్రించేందుకు గ్రామాలలో, కళాశాలలో నషా ముక్త్ భారత్ అభియాన్ క్రింద అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు . ఎస్. పి. మాట్లాడుతూ జిల్లాలో 2025 సంవత్సరంలో ఇప్పటివరకు 21 కేసులు నమోదు చేయడం జరిగిందని బాధితులకు నష్టపరిహారం అందించి కేసులు నమోదైన వారికి శిక్ష పడేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు అట్రాసిటీ కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ ఆదివాసీలు మహిళలపై లైంగిక వేధింపులు, మానవ అక్రమ రవాణా పై దృష్టి సారించి ఇలాంటి ఘటనలు జరగకుండా నియంత్రణ చర్యలు తీసుకోవాలని అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. కేసులు నమోదైన వారికి స్టేషన్ బెయిల్ ఇవ్వకూడదని తెలిపారు కార్యక్రమంలో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి సజీవన్, కాగజ్ నగర్ డి ఎస్ పి రామానుజం, కమిటీ సభ్యులు రేగుంట కేశవరావు, సిడాం అర్జు, కోబ్రగడే గంగుబాయి, ఇగురపు గణేష్, మహల్కర్ అశోక్ పి. వెంకట్ డి.సి.ఆర్.బి. ఇన్స్పెక్టర్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ఢిల్లీకి బయలెల్లిన జిల్లా కాంగ్రె స్ నేతలు



**ఆదిలాబాద్ బ్యూరో, ఆగస్టు 5, (ప్రజా జ్యోతి)** బిసి రిజర్వేషన్ల సాధన కోసం కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న ఉ ద్యమంలో భాగంగా ఢిల్లీలో చేపట్టనున్న మహా ధర్నాకు అదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ నే తలు తరలి వెళ్లారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పలువురు మంత్రుల ఆధ్వర్యం లో జరగనున్న ఈ ధర్నాకు ఉ మ్మడి ఆదిలాబాద్ జిల్లాకు చెం దిన పలువురు ముఖ్య నేత లు బయలుదేరి వెళ్లారు. తె లంగాణ రాష్ట్రంలో బి సి లకు 42 శాతం రిజర్వేషన్ లు క ల్పించాలని కాంగ్రెస్ పార్టీ గత కొంత కాలంగా కసరత్తు మొ దలు పెట్టింది. దీనికి కేంద్ర ప్ర భుత్వం అనుమతి అవసరం ఉన్న దృష్ట్యా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పలు మార్లు కేంద్ర ప్రభుత్వం కు విజ్ఞప్తి చేసింది. కేంద్ర ప్రభుత్వం నుంచి ఎలాం టి సానుకూలత రాలేకపో యింది. దీంతో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నేతలు దేశ రాజధాని ఢిల్లీలో ఆందోళన చేపట్టి రిజర్వేషన్ లు సాధించే దిశగా ఆందోళన కు దిగింది. ఢిల్లీలో 3 రోజుల పాటు ఆందో ళ న చేపట్టి కేంద్ర ప్రభుత్వం ను క దిలించాలని పట్టుతో మూడు రోజుల పాటు ఆందో ళ న కు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నేతలు పిలుపునిచ్చారు. 6,7, 8 మూడు రోజులు ఈ ఆందో ళన లు చేపట్టనుంది.

# స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

## కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్ జిల్లా ప్రతినిధి , ఆగస్టు 5 (ప్రజాజ్యోతి):** జిల్లా కేంద్రంలో ఆగస్టు 15న జరగనున్న స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో ఏర్పాట్లపై సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వేడుకలకు ప్రోటోకాల్ ప్రకారం ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రముఖులకు ఆహ్వానాలు పంపించాలని సూచించారు. సీటింగ్ ఏర్పాట్లు క్రమబద్ధంగా ఉండాలని చెప్పారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా దేశభక్తి ప్రతిఫలించాల్సిందిగా సూచించారు. వేదిక వద్ద త్రాగునీరు, పండ్లు, ఫలహారాలు విద్యార్థులకు సమయానికి అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వేడుకల నిర్వహణకు ఎన్టీఆర్ మినీ స్టేడియాన్ని ముందుగా పరిశీలించి మైదానం చదును, పారిశుద్ధ్యం, విద్యుత్ సరఫరా, వేదిక అలంకరణ వంటి అంశాల్లో లోపాలు లేకుండా చూడాలని మున్సిపల్, రెవెన్యూ, పోలీసు అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వేదికను పూలతో అందంగా ముస్తాబు చేయాలని సూచించారు. అలాగే వివిధ శాఖల అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేసేలా శకటాలు, స్టాళ్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. అత్యవసర వైద్య సిబ్బంది, మందులు, అగ్నిమాపక బృందం అందుబాటులో ఉండాలని చెప్పారు. ట్రాఫిక్ సమస్యలు లేకుండా పోలీసు శాఖ పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీవో రత్న కళ్యాణి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




# కటౌట్ చూస్తూ... బ్రేకులు వేస్తూ

- ప్రమాదాల నివారణకు సరి కొత్త ఆలోచనతో జిల్లా పోలీస్ యంత్రాంగం
- జాతీయ రహదారిపై హాట్ స్పాట్స్ వద్ద పోలీసు వాహనం, ట్రాఫిక్ కానిస్టేబుల్‌తో కటౌట్ ఏర్పాటు
- పోలీసు వాహనాన్ని చూసి బ్రేకులు వేస్తున్న వాహనదారులు
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**ఆదిలాబాద్ బ్యూరో, ఆగస్టు 5 (ప్రజాజ్యోతి):** జిల్లాలో జాతీయ రహదారిపై వేగ నియంత్రణ చేస్తూ ప్రమా దాలను అరికట్టడానికి జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన దూర దృష్టి, మేధాశక్తి తో జిల్లాలో నూతనంగా జాతీయ రహదారి -44 పై ప్రమాదాల నివారణకు అత్యధికంగా ప్రమాదాలు జరు గుతున్న హాట్స్ స్పాట్ లను గు ర్తించి అక్కడ వేగ నియంత్రణ కోసం ప్రత్యేకంగా డయల్ 100 వాహనం, ట్రాఫిక్ కానిస్టేబుల్ తో కూడిన కటౌట్ లను ఏర్పా టుచేసి ప్రజలు, వాహనదారు లు వేగ నియంత్రణ, ట్రాఫిక్ ని బంధనలు పాటించే విధంగా కృషి చేయడం జరుగుతుంది. జిల్లాలో ప్రమాదాల ద్వారా ప్రా ణ నష్టం పూర్తిగా నిర్మూలించ డానికి జిల్లా పోలీసు యంత్రాం గం జిల్లా ఎస్పీ అఖిల్ మహాజ న్ ఐపిఎస్ ఆలోచనతో జిల్లా లో గుడిహత్నూర్ మేకల గండి వద్ద, నేరడిగొండ మండలం బంధం ఎక్స్ రోడ్డు వద్ద, రెండు చోట్ల పోలీసు వాహనం, ట్రాఫిక్ కానిస్టేబుల్ కనిపించే విధంగా కటౌట్లను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లా డుతూ వాహనం పోలీసులు ఉంటేనే వాహనదారులు, ప్రజ లు సరైన ట్రాఫిక్ నియమ ని బంధనలు, వేగ నియంత్రణ చే స్తూ ప్రమాదాలకు గురికాకుం డా ఉంటారని తెలిపారు. వా హనదారులకు స్వీయ వేగ ని యంత్రణ లేకపోవడం ద్వారా గత రెండు సంవత్సరాలలో ప్ర మాదాలు ఎక్కువగా జరిగిన ప్రదేశాలను గుర్తించి ప్రాణ న ష్టాన్ని అరికట్టడానికి ప్రత్యేకం గా కటౌట్లను చేయించి ఏర్పా టు చేయడం జరిగిందన్నారు. వాహనదారులు పోలీసులను చూసి బ్రేకులు వేస్తూ వేగ ని యంత్రణ చేస్తూ హెల్మెట్ ధరి స్తూ ఉండటం జరుగు తుంద న్నారు. ప్రజల రక్షణకై జిల్లా పో లీసు యంత్రాంగం వినూత్న రీ తిలో సేవలందిస్తూ తమదైన శై లిలో జిల్లా ప్రజలకు చేరువ వు తున్నదని తెలిపారు.

